

మనం

వరంగల్ అర్బన్ వరంగల్ రూరల్ జనగామ జయశంకర్ మహబూబాబాద్

ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు : 16

గుత్తేదారుల నిర్లక్ష్యంతో లక్ష్యానికి గండి

- నిర్ణీత గడువులోగా పూర్తి కాకుంటే గుత్తేదారుల మార్పు
- పనులు త్వరితిగతిన పూర్తికై విస్తృతంగా పర్యటనలు, సమీక్షలు
- అధికారుల తీరుపై మండిపడిన వేముల, స్మితాసబర్వాల్
- దోర్నకల్ నియోజక వర్గానికి 15 నాటికి తాగు నీరు
- ఎదుళ్ళగుట్ట పనులను పరిశీలించిన రాష్ట్ర వైస్ ఛైర్మన్ వేముల, సీఎంవో స్మితా సబర్వాల్, మంత్రి తుమ్మల

2 లో



వీరభద్రుడి సేవలో మెదక్ ఏఎస్పీ

- భారీ ఎత్తున బైక్ ర్యాలీ
- ఘనంగా స్వాగతం పలికిన యువసేన, కార్యకర్తలు
- మానుకోట జిల్లా జాగృతి ఆధ్వర్యంలో ఘనస్వాగతం
- పలువురిని పరామర్శ, ఆర్థిక సహాయం

9లో

అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

- కష్టాలు అదిగమించినప్పడే భవిష్యత్ వెలుగునిస్తుంది
- సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
- పోలీస్ ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు అభినందనీయం
- ఆగస్టు 15 వరకు 1లక్ష 25 వేల పోస్టులు భర్తి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



మహబూబాబాద్,మనం ప్రతినిధిః

రాష్ట్రంలో యువత అన్ని రంగాల్లో ముందుండాలని,కష్టాలు,అవమానాలు,జీవితంలో ఒడి దొడుకలు తట్టుకొని అవరోధాలు అధిగమించినప్పడే భవిష్యత్ జీవితం వెలుగు నిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు.జిల్లా కేంద్రంలోని ఈదుల పూసపల్లి రోడ్‌లో మహర్షీ పాఠశాల ఎదురుగా గొపాల్ నగర్ కాలనీలో పట్టణ ప్రజలకు అహ్లాధ కరమైనా వాతవరణంను అందించేందుకు ప్రభుత్వం నిర్మించిన చిల్డ్రెన్ పార్కును శనివారం కడియం శ్రీహరి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మిగతా 2లో..

ఇసుక ధరలకు రెక్కలు

కానరాని ప్రభుత్వ ఇసుక డీపోలు

- ఇష్టారాజ్యంగా ఇసుక దందా
- కొరవడిన ప్రభుత్వ నియంత్రణ
- పనులు దొరక్క పస్తులుంటున్న నిర్మాణ కార్మికులు
- ధరలు మూడురెట్లు పెంచి అమ్ముతున్న నిర్వాహకులు



వరంగల్ అర్బన్ జిల్లా ప్రతినిధి, జనవరి 6, మనంన్యూస్ః

నగరంలో ఇసుక ధరలకు రెక్కలొచ్చాయి. అడ్డూ అదుపు లేకుండా ధరలు పెరిగాయి. ఇష్టారాజ్యంగా ఇసుక దందా కొనసాగుతోంది. ప్రభుత్వ నియంత్రణ కొరవడింది. ప్రభుత్వ నిబంధనలకు భిన్నంగా ధరలు మూడురేట్లు పెంచి అమ్ముతున్నారు. దీంతో సామాన్య మధ్యతరగతి వర్గాలు ఇసుకను కొనలేక నిర్మాణ పనులను వాయిదా వేసుకుంటున్నారు. ఫలితం గా నిర్మాణ కార్మికులకు పను లు కరువ య్యాయి. పనులు దొరక్క పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వారానికి ఒకరోజు కూడా పని దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మాత్రం ఇసుక ధరలను అదుపు చేయడంలో, నిర్మాణ అవసరమైన ఇనుము, సిమెంట్ తదితర ధరలను మిగతా 2లో..

ఇసుక ధరలకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి

నిలువరించి అందరికీ అందుబాటులోకి తేవడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇసుక దందా

ఇసుక ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం ఇసుకను అందరు కొనుగోలు చేసేలా ప్రభుత్వ ధరను నిర్ణయించింది. కానీ ఎక్కడా అమలు కావడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం క్యూబిక్ మీటర్ ఇసుకను రూ.600లకు అమ్మాల్సి ఉంది. కానీ ప్రస్తుతం అందుకు మూడురేట్లు పెంచి అమ్ముతున్నారు. ఈ ధర ఒక్కో ఏరియాలో ఒక్కో రకంగా ఉంది. కొనుగోలుదారుడి అవసరాన్ని బట్టి అమ్మకందారుడు ఒక్కో రకమైన ధరతో అమ్ముతుండటం గమనార్హం. ఈ లెక్కన ప్రభుత్వ ధర ప్రకారం 10వేలకు రావాల్సిన ఇసుక 20వేలకు పైగా ధర పెట్టి కొనాల్సిన పరిస్థితి ఏర్పడటం గమనార్హం.

కానరాని ప్రభుత్వ ఇసుక డిపోలు

నగరంలో ప్రభుత్వ ఇసుక డిపోలు కానరావడం లేదు. ఇసుక డిపోలను ఏర్పాటు చేసి సరసమైన ధరలకు అందరికీ ఇసుకను అందుబాటులో ఉంచుతామని చెప్పిన ప్రభుత్వాధినేతల మాటలకు రూపం లేకుండాపోయింది. దీంతో ప్రైవేటు ఇసుక డిపోలు విపరీతంగా వెలిశాయి. అర్బన్ జిల్లావ్యాప్తంగా సుమారు వేయి నుండి 15వందలకు పైగా ప్రైవేటు ఇసుక డిపోలు ఉండటం గమనార్హం. ప్రభుత్వ ఇసుక డిపోలు లేకపోవడంతో ఇసుక దందా విపరీతంగా పెరిగిపోయింది. విచ్చలవిడిగా ధరలను పెంచి అమ్మడం జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.

కొరవడిన ప్రభుత్వ నియంత్రణ

ప్రభుత్వం ఇసుక దందాను అదుపు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ధరలను అదుపు చేసి అందరికీ ఇసుకను అందుబాటులోకి తేవాల్సిన ప్రభుత్వం ఏం పట్టనట్లుగా ఉంటుంది. ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇసుక దందా రాజ్యమేలుతోందని పలువురు భావిస్తున్నారు.

నిర్మాణ కార్మికులకు పనులు కరువు

ఇసుక ధరలు విపరీతంగా పెరగడం, ఇనుము, సిమెంట్, నిర్మాణ అవసరమైన వస్తువుల ధరలను అందుబాటులో లేకపోవడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు నిర్మాణాలను వాయిదా వేసుకుంటున్నారు. దీంతో నిత్యం నిర్మాణ కార్మికులుగా ఉండే వారికి ఉపాధి కరువైంది. నగరంలోని సుమారు 50 ప్రధాన అడ్డాల్లోని కార్మికులను కదిలిస్తే పనులు లేక పస్తులుంటున్న బాధలు వెలిబుచ్చుతున్నారు.

ఇసుక ధరలను అదుపు చేయాలి

ఇసుక ధరలు అందుబాటులో లేకపోయే సరికి నిర్మాణాలు వాయిదాలు వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రైవేటు ఇసుక డిపోలు విపరీతంగా పెరిగిపోయాయి.ధరలు సైతం ఎక్కువగా ఉన్నాయి. దీంతో కొనలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఇసుక డిపోలను ఏర్పాటు చేయాలి. ఇసుక దందాను అరికట్టాలి. ధరలను నియంత్రించాలి. ఇసుకను అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి.

రావుల నర్సింహా

గుత్తేదారుల నిర్లక్ష్యంతో లక్ష్యానికి గండి

మహబూబాబాద్, జనవరి 06,మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్య నుంచి గ్రామల ప్రజలను విముక్తి కలిగించలనే లక్ష్యంతో రూ. 21వేల కోట్లు వ్యయంతో 24వేల గ్రామాలలో ప్రతి ఇంటికి తాగునీరు అందాలన్న ఆశయంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేపట్టిన మిషన్ భగీరథ పథకం నిర్ణీత సమయంలోనే పూర్తి చేయటానికి ముఖ్య మంత్రి పలుమార్లు సమావేశాలు నిర్వహించి అధికా రులకు దిశానిర్దేశం చేసినప్పటికి పనులలో జాప్యం జరుగుతుందని పనులు నిర్వహిస్తున్న గుత్తేదారులపై మిషన్‌భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శివారు ఎద్దుఖ్ళుగుట్టపై చేపట్టిన మిషన్ భగీరథ పనులను పరిశీలించాడా నికి భద్రాద్రా కొత్తగూడెం జిల్లా మణగూరులో చేప ట్టిన పనులను పర్యవేక్షించి అనంతరం మణగూరు నుంచి మరిపెడకు ప్రత్యేక హైలికాప్టర్‌లో వచ్చారు. ఎద్దుఖ్ళు గుట్టపై చేపట్టిన పనులను పరిశీలించి అనంతరం ఉమ్మడి పూర్వ వరంగల్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాను నిర్వహించారు. మిషన్‌భగీరథ పనులలో అలసత్వం వహిస్తున్న గుత్తేదారులు నిర్ణించిన సమయంలోగా పనులను పూర్తి చేయకుంటే వారిని పనుల నుంచి తొలగించి మారో కంపెనీలకు పనులను అప్పగిస్తామని ఎన్‌సిసి,మెగా, జిపిసి కంపెనీలను హెచ్చారించారు. ప్రతి ఇంటికి తాగునీరు అందాలన్న ఆశయంతో ఈ పథకానికి ప్రారంభించారని అనుకున్న సమయానికి పనులు పూర్తి కాకపోవడంతో మిషన్‌భగీరథ పనులకు కొంతమంది గుతేదారులు పనులు పూర్తి చేయకుండా లక్ష్యానికి తూట్లు పోడుస్తున్నారని ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి మిషన్ భగీరథ పనులపై పర్యటనలు, సమీక్షలు నిర్వహించాలని నిర్ణయించగా మిషన్‌భగీరథ పనులపై అలసత్వం వహిస్తున్న అధికారుతో సమీక్షలు నిర్వహించి పనుల నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలనే లక్ష్యంతోనే మరిపెడలో చేపట్టిన మిషన్ భగీరథ పనులను పరిశీలించాడాని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి సితాసబర్వాల్ పాటు పనులను స్వయంగా పరిశీలించాడని వచ్చిన్నట్లు ఆపథకం రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.. గతంలో అనేక మార్లు సమయం ఇచ్చామని ఇప్పుడు సమయం ఇచ్చే అవకాశం లేదన్నారు. అనుకున్నా గడువులోగా ట్రయల్‌రన్ నిర్వహించి ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని కొరారు. డోర్నకల్ నియోజకవర్గని జనవరి 15లోగ ప్రతి ఇంటికి తాగునీరందించటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అక్కడక్క ప్యాచ్ వర్కులు ఉన్నాయని అన్నింటిని పూర్తి చేసిన ఫిబ్రవరి నెలలోగా ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమీక్ష సమేశం ఈ సమీక్ష సమావేశంలో ఈయంసీ సురేందర్, ఎమ్మెల్యేలు డిఎస్ రెడ్యానాయక్, మదన్‌లాల్, ఖమ్మం జెడ్పీర్సన్ కవిత, మహబూబాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ,ఏఈలు,డీఈలు సురేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నాగేశ్వరావు, జానేశ్వర్‌రావు మహబూబాబాద్, తొర్రూర్ ఆర్‌డివోలు కృష్ణవేణి, భాస్కర్‌రావుతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలా ఆర్డివోలు, అధికారులు, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు ఆజ్మీరా సీతారాంనాయక్,మానుకోట ఎమ్మెల్యే భానోత్ శంకర్‌నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనుకయ్యలు పాల్గొని రిబ్బన్ కత్తిరించారు.పార్కులో కొంత సమయం కెటాయించి ఉల్లాసంగా గడిపి, పార్కు నిర్మాణం బాగుందని,ఈ పార్కునిర్మాణంతో పట్టణ ప్రజల ఆకాల కోరిక తీరిందని ఆయన అన్నారు.అనంతరం పట్టణంలో యశోధ గార్డెన్‌లో జిల్లా పోలీస్ అధికారి నంద్యాల కోటిరెడ్డి నేతృత్వంలో పోలీస్ కానిస్టేబుల్ పోటి పరీక్షల అభ్యర్థులకు ఉచిత శిక్షణ శిబిరం కార్యక్రమానికి కడియం శ్రీహరి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..యువతలో నమ్మకాన్ని విస్వాసాన్ని నింపడానికి ప్రతి విద్యార్థి నిరుద్యోగి నేటి పోటి తత్వ ప్రపంచాన్ని తట్టుకొని విద్యతో పాటు అన్ని రంగాల్లో ఉత్సహంగా పాల్గొంటూ ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆయన అన్నారు.

కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నూతనంగ అవిర్భవించిన మానుకోట జిల్లాలో ఎక్కువగా ఎస్సీ,ఎస్టీ,బీసీ వెను క బడిన యువతే అధిక సంఖ్యలో ఉన్నారని, వా రందరు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమా పథ కాలను ప్రతి ఒక్కరు సద్వినియోగ పర్చుకోవాలని ఆయన సూచించారు.గత ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ సంవత్సర కాలంలో లక్ష ఉద్యో గాలు నియమకాలు చేపడుతామని హమీలు ఇచ్చార ని అందులో భాగంగానే గతంలో 10 వేల పోలీసు ఉద్యోగాలను భర్తి చేశారని,అలాగే రాష్ట్రంలో ఖాలీ గాఉన్న ఉపాధ్యాయుల పోస్టులు 8,792 భర్తి చేశార ని,విద్యుత్,తదితర శాఖల్లో మరి కొన్ని పోస్టులు భర్తి చేశారని, త్వరలో 10 వేల పోలీస్ ఉద్యోగాలు,టీచర్ పోస్టులు వచ్చే ఆగస్టు 15 వరకు 1లక్ష 25 వేల పోస్టులు భర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో పోలీసుల ఆద్వర్యంలో ఉత్సహవంతులైన యువతను ఆర్థికంగా ఆదుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని అన్నారు.

ఎంపీ,సితారాం నాయక్‌మాట్లాడుతూ..

శాంతి భద్రతల పరి రక్షణలో ఎల్లప్పుడు బీజీగా ఉంటూకూడ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం చాల గొప్ప విషయం అన్నారు. యువత అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని,మహిళలు,విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగుతూ ఇంగ్లీష్ భాషను అభివృద్ధి పరుచుకొవాలని అన్నారు.

పోటి ప్రపంచంలొ పోటి తత్వం బాగ పెరిగిందని దాన్ని తట్టుకోవాలంటే తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు చూపిన తెగువను జీవితంలో పైకి రావడానికి చూపెట్టాలని అన్నారు. చదువు,క్రమ పట్టు ధలతోనే తాను గల్లినుండి డీల్లి స్థాయికి ఎదిగామాని ఉదహరించారు. అవమానాలతో పాటు ఉన్నత శిఖరాలుగా ఎదిగిన అంబేద్కర్, సీవి రామన్,అబ్రహం లింకన్‌లకు కులం పేదరికం అడ్డ రాలేదని,ఆశయం పెట్టుకొని చదివితే తప్పకుండా లక్ష్యం చేరుకుంటారాని ఆయన అన్నారు.జిల్లా క్రీడల్లో చరిత్ర ఉందని జాతీయ,అంతర్జాతీయా స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఎంతో మంది వివిద రకాల ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆయన అన్నారు.


జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి మాట్లాడుతూ ...

మానుకోట గతంలో అన్నిర కాల అ సాంఘీక శక్తులకు,కార్యక్రమాలకు నిలయంగా ఉండేదని జిల్లా ఏర్పాటు తరువాత గత ఆరు నెలలుగా తమ ప్రయత్నంతో 2018లో క్రైం ఫ్రీజోన్‌గా మార్చడానికి ప్రయత్నిస్తామన్నారు.అందులో భాగంగా యువతకు మోటివేషన్,క్రీడల ద్వారా వివిద రకాల కార్యక్రమల ద్వారా క్రైం రేటు ను తగ్గించే దిశగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని,నేటి మానుకోట మొక్కలే రేపటి మానుకోట మ్రానులుగా మారుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ దామోదర్‌రెడ్డి ,ఆర్డీఓ భాస్కర్‌రావు,ఎఎస్పీ గిరధర్ రావు,డిఎస్పీ నరేష్ కుమార్ నాయక్,మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా మురళినాయక్,గాయత్రి గ్రానైట్ అధినేతా రవి చంద్రన్,బాలి కిరన్ కోచింగ్ సెంటర్ చైర్మన్ బాలి కిరన్,నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోగుల ఆత్మబంధువు డాక్టర్ విశ్వనాథరావు

హన్మకొండ టౌన్, జనవరి 6, మనంన్యూస్: డాక్టర్ విశ్వనాథరావు రోగుల ఆత్మబంధువని, ఆయన రోగులను తన సొంత కుటుంబసభ్యులుగా భావించి వైద్యసేవలు అందించారని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శనివారం ఆయన కాజీపేటలో ఇటీవల అమెరికాలో మృతి చెందిన డాక్టర్ విశ్వనాథరావు కుటుంబసభ్యులతోపాటు ఆయన సోదరుడు ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌లను పరామర్శించారు. విశ్వనాథరావు మృతికి సంతాపం తెలిపి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ విశ్వనాథరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, వ్యాపారాత్మక ధోరణితో కాకుండా సేవాభావంతో వైద్యం అందించారని కొనియాడారు. వివిధ సంస్థల్లో పనిచేసి అందరిలో మంచి



పేరు తెచ్చుకున్నారని, ఆయన మృతి వరంగల్ జిల్లా ప్రజలకు పూడ్చలేనిదని అన్నారు. ఆయన వివాదరహితుడిగా, ఆప్తుడిగా, దాతగా, పేదల వైద్యుడిగా, నిగర్వి గా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.

ప్రజాపోరాటాలతోనే భూములు పరిరక్షణ

నర్సంపేట, జనవరి 06 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా చేపట్టిన భూసర్వేలో గ్రామాలలోని ప్రజల భూములను కాజేసే కుట్రదాగుందని ఎంసీపీఐయు పొలిట్ బ్యూరో సభ్యుడు మద్దికాల అశోక్ ఆరోపించారు. నర్సంపేట పట్టణంలోని ఆర్డివో కార్యాలయానికి వచ్చిన దుగ్గొండి మండలంలోని ఆడవిరంగాపురం గ్రామ రైతులను ఉద్దేవించి ఆయన శనివారం మాట్లాడారు.

అడవిరంగా పురం గ్రామంలో సర్వేనంబర్ 8 లో 84.35 ఎకరాల భూమి 71 మంది రైతులు పట్టాలు కల్గివున్నారని, సర్వేసందర్భంగా ఆట్టి భూముల వివరాలను సేకరించకుండా పట్టాలను రద్దు చేయడానికి శనివారం రైతులను ఆర్డివో కార్యాలయానికి హజరుకావాలని పిలిపించారని ఆయన ఆరోపించారు. రైతాంగం సంఘటితంగా ఉండి ప్రభుత్వం కుట్రలను ప్రతిఘటించాలని, ఐక్యంగా ఉంటేనే ఎంతటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చన్నారు. 1994నాటి పూర్వపు రోజులు పున:రావృత్తం కావాలని, అవినీతి,అక్రమాలు, డబ్బులు ఇచ్చి ఓటురాజకీయాలు లేవని నీతి నిజాయితీలు కష్టాన్ని నమ్ముకునే పనిచేసే వారికి మంచి రోజులు రావాలంటే బడుగుబలహీన వర్గాలన్ని ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి గాదగోని రవి, కన్నం వెంకన్న, నాగెల్లి కొమురయ్య, మొగలిచెర్ల సందీప్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

కూడు, గూడు లేకుండా బంగారు తెలంగాణ ఎలా?

బచ్చన్నపేట, జనవరి 6, మనం న్యూస్: గ్రామాలలో మేజారిటీ ప్రజల నిత్యావసరాలయిన కూడు,గూడు లేక యిబ్బందులు పడుతుంటే వాటిని తీర్చేదారి మరచి ఊకదంపుడు ఉపన్యాసాలతో బంగారు తెలంగాణ తెస్తానని చెప్పడం హాస్యాస్పదమని టీ మాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందునాయక్ అన్నారు. శనివారం పడమటి కేశ్వాపూర్,మన్‌సాన్ పల్లి,ఇటుకాల పల్లి,నక్కవాని గూడెం గ్రామాలలో టీ మాస్ నాయకులు సమస్యలపై సర్వేచేశారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళ పెండింగ్ బిల్లులు రాక ఒకవైపు ఇబ్బందులు పడుతుంటే, అర్హులైన వారందరికి డబుల్ బెడ్ రూంలు కట్టిస్తామని గొప్పలు చెప్పి పునాదిరాయి ఎందుకు వేయలేదని ప్రశ్నించారు.గ్రామాలలో మంచినీరు,పారిశుధ్యం సక్రమంగా అందుబాటులో లేవని తెలిపారు. అన్నికాల సమస్యలపై టీ మాస్ ఎల్లప్పుడూ పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేష్,ఎండీ మహబూబ్ అలీ,బావండ్ల సత్తయ్య,శివులు,బాబు,గీస మల్లయ్య,బాలరాజు,సెవాస్ కుమార్‌లు పాల్గొన్నారు.



గ్రామాలలో 'టీ మాస్' బృందం

25లోపు మండలంలోని గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించాలి

- అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు
- ఎంపీపీ నేతాని సులోచన

పరకాల , జనవరి 06, మనంన్యూస్ : ఈనెల 25లోపు మండలంలోని అన్ని గ్రామాలను అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఓడిఎఫ్ మండలంగా ప్రకటించాలని ఎంపిపి నేతాని సులోచన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపిడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిడీవో శ్రీనివాస్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఎంపిపి నేతాని పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సహకారంతో అన్ని శాఖల అధికారులు స్వచ్ఛ్ భారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతా రహితంగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి ఓడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించి బంగారు తెలంగాణలో భాగస్వామ్యులు కావాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో వారు చేసిన డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను తెలిసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని నాగారం, పైడిపెల్లి గ్రామాలలో వృద్ధులకు ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్‌లలో అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పెడుతూ డబ్బులు వసూలు చేస్తున్నారని పరకాల పీఏసీఎస్ చైర్మన్ కట్కూరి దేవేందర్‌రెడ్డి ఆరోపించడంతో ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా ఘాటుగా స్పందించారు. అదేవిధంగా విద్య, వైద్య, ఆరోగ్య ఆలలో గణనీయమైన మార్పు వచ్చిందని పేదలకు ప్రభుత్వం అందిచే కేసీఆర్ కిట్లు, ప్రసూతుల సంఖ్య గర్భిణీ స్త్రీలకు అందించే పోషకాహార విలువలు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే ప్రోత్సాహ నగదును ఇవ్వడంలో ముందుందని 104 ద్వారా ఊరూర ప్రజలకు వైద్య సిబ్బందిచే మందుల పంపిణీ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఓ నాయకుడు స్పందిస్తూ టీఆర్‌ఎస్ నాయకులకే సబ్సిడీ ట్రాక్టర్లు, అందించడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వమే పనిచేస్తుందని భూస్వాములకు సబ్సిడీ రుణాలు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అందుకు అధికారులు నాయకులకు వత్తాసు పలుకుతున్నారని ఎద్దేవ చేశారు. ఉపాధిహామీ పథకం ద్వారా కార్మికులకు కూలీలకు పెండింగ్‌లో ఉన్న డబ్బులను 2,3 రోజుల్లో చెల్లించడం జరుగుతుందని అన్నారు. హరితహారం స్మశాన వాటికల నిర్మాణాల పనులన వేగవంతం చేయాలని రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీలను ఉపయోగించుకోవాలని అన్నారు.ప్రభుత్వం నిరుపేదలకు అందించే సబ్సిడీ గొర్రెలు 40 శాతం మేరకు మార్కెట్‌లో సబ్సిడీ దారులు అమ్ముకుంటున్నారని ఇందులో ప్రభుత్వం అధికారులు అట్టి వారి పై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ల ద్వారా నిరుద్యోగులకు గతం కంటే నేడు అధికమొత్తంలో విద్యా రుణసైకార్యాలను అందిస్తుందని వాటిని పెద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరుగుతున్న సంబంధిత అధికారులు డీలర్ల పై చర్యలు తీసుకోవడం లేదని డీలర్ల ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ నెల రోజులు ఇవ్వాల్సిన బియ్యాన్ని 2,3 రోజుల్లో ముగిస్తూ బయోమెట్రిక్ లాక్ అయ్యాయని చెప్పుతూ అక్రమాలకే పాలుపడుతున్నారు. భూ ప్రక్షాలన, పట్టణ కేంద్రం తప్ప గ్రామాల్లో 80శాతం సంపూర్ణంగా పూర్తి అయ్యిందని అన్నారు. ప్రభుత్వం గ్రామాల్లోని సీసీ రోడ్లకు సైడు కాలువలకు కోట్లు కేటాయించి మురుగుతున్న పనులు చేపట్టడంతో అధికారులు నాయకులు విఫలం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పోరిక హరికృష్ణ, ఈవో పీఆర్‌డీ కృపాకర్, వివిధ శాఖల అధికారులు పీఏసీఎస్ చైర్మన్లు దేవేందర్‌రెడ్డి, గోల్కొండ సదానందం ఎంపిటీసీలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మాజీ సర్పంచ్‌కి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బోడకుంటి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

బచ్చన్నపేట, జనవరి 6, మనం న్యూస్: అలీంపూర్ గ్రామ సర్పంచి గూడ సులోచన అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. పంచాయితీ వ్యవస్థ ఏర్పాటు అయిన తరువాత అలీంపురంతో పాటు, గంగాపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాలకు సర్పంచి పదవి చేపట్టి సుపరిపాలన అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆమె అంత్యక్రియలకు ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరయ్యారయి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కుమా రుడు రవీందర్ రెడ్డిని ఓదార్చి అనంతరం వారు మాట్లాడుతూ వీరి కుటుంబం మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేస్తూ ప్రజల ఆదరాభిమానులను చూరగొంటున్నారని తెలిపారు. విప్‌తో పాటు సర్పంచి నర్సెడ్ల బాల్‌రెడ్డి,ఎంపీటీసీ దాసారం అరుణశ్రీనివాస్,వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న 'బోడకుంటి వెంకటేశ్వర్లు'

ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

శాయంపేట, జనవరి 6, మనం న్యూస్ : మంద కృష్ణమాదిగ అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 365 జాతీయ రహదారి మందారిపేట వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మస్క సదయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మంద కృష్ణను వేధించడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. అందులో భాగంగానే పదేపదే అరెస్టులకు పాల్పడుతోందని అన్నారు. ఎ,బి,సి,డి వర్గీకరణ అంశాన్ని పక్కకు పెట్టడమే కేసీఆర్ లక్ష్యంగా కనపడుతోందని విమర్శించారు. నిజంగా ప్రభుత్వానికి మాదిగల పట్ల సానుకూల దృక్పథం ఉంటే అఖిలపక్షాన్ని కేంద్రం వద్ద ప్రవేశపెట్టాలని కోరారు. సుమారు అర్ధగంట పాటు జరిగిన ఈ రాస్తారోకో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఏసీపీ సుధీంద్ర, తహశీల్దార్ వెంకటభాస్కర్ రాస్తారోకో నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుల వద్దకు వచ్చి చర్చలు జరిపి రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అరి కిల్ల దేవయ్య, మండలాధ్యక్షుడు పోతుగంటి రజనీకర్, ఎబిఎస్ఎఫ్ రూరల్ జిల్లా కన్వీనర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

పరకాల రూరల్ , జనవరి 06, మనంన్యూస్ : నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వ పర్యవేక్షణలో సువర్ణ అవకాశాన్ని కల్పించనున్నట్లు డీడీయు జీకేవై ప్రాజెక్టు ఆఫీసరు బి రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీన్‌దయాల్ (ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన పథకం) డిడియుజీకెవై ఆధ్వర్యంలో సుమతీ కార్పోరేట్ సర్వీసెస్ ఈజియం సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్యగల వయస్సువారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోలగరని అన్నారు. అదేవిధంగా ఆయా రంగ నిపుణులచే ఇంగ్లీషు, కంప్యూటర్, ఆఫీస్ అసిస్టెంట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌తో పాటు శిక్షణ ఇచ్చి 100 శాతం ఆఫీసు అసిస్టెంట్, అగ్రికల్చర్ సీడ్‌లలో ఉద్యోగాలు ఇప్పించ బడను ఈ శిక్షణ కాలం 4 నెలలతో పాటు నాణ్యమైన ఉచిత భోజనం వసతి కల్పించ బడునని తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ యువత ఈ క్రింద సెల్ నెంబర్ 9849677453, 8074684582లకు సంప్రదించ గలరు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కుమ్మం రవీందర్‌రెడ్డి



నూతనంగా ఎన్నికైన మార్కెట్ చైర్మన్ మాట్లాడుతున్న దృశ్యం

పరకాల, జనవరి 06, మనంన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ పరకాల కమిటి చైర్మన్‌గా కుమ్మం రవీందర్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. శనివారం వ్యవసాయ మార్కెట్‌లోని చైర్మన్ ఛాంబర్‌లో పూజా కార్యక్రమాలను నిర్వహించి నూతన వ్యవసాయ కమిటి చైర్మన్‌గా బాధ్యతలను చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ నా నియమానికి కృషి చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, మంత్రి హరిష్‌రావుకు, స్పీకర్ మధుసూధనాచారికి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి పరుచుటలో కృషి చేస్తానని అందరి సహకారంతో మార్కెట్‌ను ప్రభుత్వంతో చర్చించి నిధులను తీసుకువస్తానని పరకాల వ్యవసాయ మార్కెట్‌కు అనుబంధంగా ఉన్న మార్కెట్‌లను కూడా అభివృద్ధి చేస్తానని అన్నారు. అదేవిధంగా వ్యవసాయ కమిటి డైరెక్టర్లకు, ఉద్యోగులకు, దాడ్వాయిలకు హమాలీలకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటి చైర్మన్‌గా ఎన్నికైన రవీందర్‌రెడ్డికి, మార్కెట్ సెక్యురేటరీ రెడ్డి నాయక్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మర్కెట్ వైస్ చైర్మన్ పావుశెట్టి వెంకన్న, డైరెక్టర్లు కూతురు ప్రతాప్‌రెడ్డి, పసుల అన్న స్వామి, యండి అఫ్జల్ బియాబాని, నిమ్మల మహేందర్, గొర్రు రమణారెడ్డి, పెరుమల్ల చక్రపాణి, బాలునాయక్, కర్రె అశోక్‌రెడ్డి, మడికొండ ప్రేమలత, రవీందర్‌రావు, టీఆర్ఎస్ నాయకులు సిబ్బంది, మధు, రమేష్, అజయ్, రాజు, హమాలీలు, దాడ్వాయిలు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

'ఆచార్య'లో ట్రెడిషనల్ ఫెస్ట్ నిర్వహణ

నర్సంపేట, జనవరి 06 మనం న్యూస్ : నర్సంపేట పట్టణంలోని ఆచార్య డిగ్రీకళాశాలలో భారతీయ సాంప్రదాయ ఉత్సవాలను (ట్రేడిషనల్ ఫెస్ట్‌ను)ను ఘనంగా శనివారం నిర్వహించారు. కళాశాల విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్ మాట్లాడుతూ దేశంలోని యువత పాశ్చ్యాత్య సంస్కృతికి అలవాడు పడి పెడద్రోమ పట్టి, విపరీత దోరణులకు పాల్పడుతున్నారని, పాశ్చాత్య సంస్కృతి,సంప్రదాయలకు మనం పాటిస్తూ తల్లిదండ్రులను, గురువులను గౌరవించే మన సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. కళాశాలలో విద్యార్థులతో సాంప్రదాయ దుస్తులతో సాంప్రదాయకతను ప్రతిబింబించిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నంద్యాల కృష్ణరెడ్డి, శ్రీరాం ఈశ్వరయ్య, రాచకట్ల రవి, పిట్టల సురేందర్, ఠాకూర్ రవీందర్‌సింగ్, సారంగపాణి, తదితరులున్నారు.

వరంగల్ గ్రామీణం

50 మంది కాంగ్రెస్‌లో చేరిక



చెన్నారావుపేట, జనవరి 06 మనం న్యూస్ : చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయనిపహాడ్ గ్రామానికి చెందిన రేన్‌బో యూత్‌క్లబ్ సభ్యులు 50 మంది ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరినట్లు శనివారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కా అశోక్, బాలజోజి,వెంకట్‌రెడ్డి, మచ్చిక రాంబాబు, మేర్గు యాకయ్యగౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆగ్రహంతో జోరందుకున్న మరుగుదొడ్ల నిర్మాణాలు



ఖానాపూర్, జనవరి 6, మనంన్యూస్ః మండలంలోని ఏడు గ్రామ పంచాయితీల పరిధిలలోని మిగిలిపోయిన మరుగుదొడ్ల నిర్మాణాలను జెసిబి సహాయంతో గుంతలు తీసి శరవేగంగా పనులను చేయిస్తూ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని శుక్రవారం రూరల్ జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఆమ్రపాలి సమావేశంలో మరుగుదొడ్ల నిర్మాణాలపై అలసత్వం వహించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు విధులనుంచి తొలగిస్తానని హెచ్చరించడంతో అధికారులలో చలనం ఏర్పడి శరవేగంగా మరుగుదొడ్ల నిర్మాణాలను నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

మిత్రమా జాగ్రత్త..! షార్ట్ ఫిలిమ్‌కు నగదు బహుమతి

నర్సంపేట, జనవరి 6 మనం న్యూస్ : సమాజంలో అనేక మంది మద్యం సేవించి వాహనాలను నడుపుతూ ఆక్సిడెంట్‌లతో చిన్న తనం లోనే ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు తీరని దు:ఖాన్ని కల్గిస్తున్న యువతకు స్ఫూర్తినిచ్చే విదంగా మిత్రమా జాగ్రత్త అనే పేరుతో షార్ట్‌ఫిలిమ్ ఫేస్‌బుక్, వాట్సప్‌లలో అప్‌లోడ్ చేసి వేలాది మంది యువకులకు మేల్కోలిపే సందేశంతో రూపొందించారు. నర్సంపేట పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశా విద్యార్ధులు ఈ ఫిలిమ్‌ను రూపొందించారు. సమాజాన్ని మేల్కోలిపే విధంగా ఉండటంతో మరిన్ని ప్రత్యేకమైన ఇతివృత్తాలతో ఫిలిమ్స్ తీసి సమాజానికి ఉపయోగపడాలని కళాశాల యాజమాన్యం విద్యార్ధులకు తమవంతు ఆర్దిక సహాయం అందించడానికి 1016 రూపాయాలను అందించినట్లు ప్రిన్సిపాల్ జీజుల సాగర్ తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫిలిమ్ రూపొందించిన విద్యార్ధులు రాజేష్, అనిల్, రంజిత్, శివ, అరుణ్, ఆజయ్, ఎ.అఖిల్, శ్రీకాంత్‌లను అభినందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నంద్యాల కృష్ణరెడ్డి, శ్రీరాం ఈశ్వరయ్య, రాచకట్ల రవి, పిట్టల సురెందర్, ఠాకూర్ రవిందర్ సింగ్, సారంగపాణి, కర్ణాకర్, రాజ్‌కుమార్, ప్రవీన్‌కుమార్, అశోక్,స్వప్నప్రి, తేజా, అస్మా, విష్ణు రాంకీషోలతో పాటు పలువురు పాల్గొన్నారు.



మద్యం మత్తులో యువత

- ఇంటర్ స్ధాయి నుంచే అలవాటు పడుతున్న వైనం
- విచ్చలవిడిగా పాకెట్ మనీ...
- 50శాతం యువత మద్యం మత్తులో తూలుతోంది

పరకాల, జనవరి 6, మనంన్యూస్ : నేటి యువతే రేపటి భావి భారతావనికి పునాదులు కావాల్సి ఉండగా యువత మద్యం మత్తులో తూలుతూ వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఎంతో మంది మేధావులు, కవులు, రచయితలు, వక్తలు ఎప్పటి కప్పుడు యువతను ప్రోత్సహిస్తూ యువత చేతిలో దేశం ఆధారపడి ఉందని యువతే దేశానికి మూల స్ధంబాలని అభివర్ణిస్తూ దేశానికి యువత పునా దుల్లాంటి వారని మారిన సమాజ దృష్టా యువత మద్యానికి ఫ్యాషన్‌లకు బానిసలై పోతున్నారు. దేశాన్ని కాపాడాల్సిన యువతే మద్యం మత్తులో ఉంటుండగా ఇక వీరేం దేశాన్ని ఉద్ధరిస్తారని ఆరోపణలు ప్రజల్లో వస్తున్నాయి. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంది కాని మద్యం చేతిలో యువత ఉంది యువత మద్యం మత్తులో పడి తప్పులు సరిదిద్దాల్సిన వారే ఈ మధ్య కాలంలో వారే తప్పులు ఎక్కువగా చేస్తున్నారు. మత్తుకు బానిసై అశాంతి అసాంఘిక కార్యక్రమాలకు నేరాలకు, ఘోరాలకు కారణమిస్తుంది ఇంటర్ స్ధాయి నుండి విద్యార్ధులు మద్యానికి బానిసలై పోతున్నారు. యువతలో మద్యం వాడకం రాను రాను ఘోరంగా పెరుగుతుండడం అనేక సంఘటనలకు తావిస్తుంది. నేటి యువత చిత్తుగా మద్యం చేసించి డ్రైవింగ్ చేయడంతో ఎన్నో ఘోర రోడ్డు ప్రమాదాలు ఎంతో మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు వికలాంగులుగా మారుతున్నారు. తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాల్సిన సమయంలో మద్యానికి బానిసై తల్లిదండ్రులకు దు:ఖాలకు దారితీస్తుంది. యువత ఇలా తయారు కావడానికి విచ్చల విడిగా పార్టీకి మనీ అని చెప్పవచ్చు. కొందరి తల్లిదండ్రుల అతి ప్రేమతో విచ్చల విడిగా డబ్బులు ఇస్తే ఆ డబ్బుతో స్నేహితులతో పార్కులకు, పబ్బులకు వెలుతూ మత్తుకు, డ్రగ్స్‌కు బానిసలవుతున్నారు. అలాంటి పిల్లల పర్యవేక్షన లేకపోవడమే సంఘటనలకు దారి తీస్తుంది. యవత మద్యానికి బానిసకావడానికి తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీ పరోక్ష కారణంగా చెప్పవచ్చు చెడు స్నేహం వలన యువత మద్యం దారి పడుతుండడంలో అతిశయోక్తి లేదని ఒక స్నేహితుడు మద్యం సేవిస్తూ తన వద్దకు వచ్చిన మరో స్నేహితున్ని కూడా తనతో పాటు మద్యం సావించమని ఒత్తిడికి గురిచేస్తూ బ్లాక్‌మేల్ చేసే సందర్భాలు లేక పోలేదు. ఈ మద్యకాలంలో అబ్బాయిలే కాదు అమ్మాయిలు డా మద్యం, మత్తుపాణియాలు, డ్రగ్స్, సిగిరేట్స్, సెల్‌ఫోన్‌ల చాటింగ్‌లతో, బ్యూటిపార్లలకు ఆకర్షితులు అవుతూ జీవితాలను నాశనం చేసుకొనుటకు పునాదులు వేసుకుంటున్నారు. అంతే కాకుండా మత్తుకు అలవాటై హత్యాచారాలు, దొంగతనాలు, దోపిడీలు, హత్యలకు పాల్పడుతున్నారు. మద్యం మత్తులో యువత మనం మనుషులమన్న మానవతా విలువలు పూర్తిగా మరిచిపోయి రాక్షసులుగా వ్యవహరిస్తున్నారు. ఒక్కసారి మద్యానికి బానిసైన యువత మద్యం కోసం దేనికైన సిద్దపడుతూ బరితెగిస్తున్నారు. తల్లిదండ్రుల ముందే ఎలాంటి భయం, జంకు లేకుండా యువత మద్యం సేవిస్తుండడం పరిపాటి. ఇలాంటి తల్లిదండ్రులు మద్యం విషయం పై తమ పిల్లలను మందలిస్తే ఏ అగాయిత్యానికి పాల్పడతారో అన్న భయంతో చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో యువత ఎక్కువగా రెచ్చిపోతున్నారు. ఈ యువత ఎక్కువగా బానిక కావడానికి చెడు స్నేహాలే హద్దులు దాటే ప్రయాణానికి స్వాగతం ఇస్తున్నాయని చెప్పుకోవచ్చు చీకటైతే చాలు మద్యంకోసం మద్యం దుకాణాల ముందు యువత బారులు తీరుతున్నారు. వైన్ షాపుల్లో యువత మద్యానికి పగలు, రాత్రిల్లు తేడా లేకుండా దర్శనమివ్వడం గమనార్హం. మద్యం మత్తులో యువత రోడ్ల వెంట తూలుతూ పడుతు లేస్తుంటారు. యువత మద్యానికి బానిస అవ్వడం వలన ప్రభుత్వానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా లాభాలకు పునాదులె. తల్లిదండ్రులు నా బిడ్డ ఏమైపోతాడో అన్న భయంతో ప్రతి రోజు చస్తూ బ్రతుకుతున్నారు. వారి పిల్లలుచేసే చెడు అలవాట్లను సమాజంలో బందువులలో తలదించుకునే పరీస్థితులను మద్యానికి బానిసైన యువత చేస్తుంది. అంతే కాకుండా సిగెరేట్లకు, గుట్కాలకు, అంబార్‌లకు, గంజాయి, పోగాలకు బానిసై అదే లోకంలో తుర్లితుండడం గమనార్హం. పట్టణాల్లో, గ్రామాల్లో యువత బెల్టు షాపులతో మద్యానికి బానిసై బెడ్ కాఫీలా బెడ్ పెగ్గులకు అలవాటుపడి వేకువజామునే తొర్లుతున్నారు. యువత పెడతోవ పట్టడానికి ప్రధాన కారణం వైన్ షాపులు, గ్రామాల బెల్టు షాపులు, డ్రగ్స్, మత్తు పాణియాలే కారణంగా చెప్పవచ్చు. ఈ మధ్య కాలంలో తెలంగాణ ప్రభుత్వం నూతన మద్యం పాలసీ విధానాన్ని తీసుకురావడంతో విచ్చల విడిగా యువత మద్యానికి బానిసలై రెచ్చిపోతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వైన్ షాపులకు వచ్చే యువతకు కఠినమైన నియమనిబంధనలు పెట్టాలని వైన్ షాపులు రాత్రి సమయాల్లో ఎక్కువసేపు ఉండకుండా గ్రామాల్లో విచ్చల విడిగా వెలిసిన బెల్టు షాపులను నియంత్రించే విధంగా తీసుకోవల్సిన ప్రభుత్వానికి ఎంతైన ఉంది.

పెట్టుబడిరాని వేరుశనగ పంట

- ఇబ్బందుల్లో రైతులు



వేరుశనగను తెంపుతున్న కూలీలు

నర్సంపేట, జనవరి 06 మనం న్యూస్ : నర్సంపేట డివిజన్‌లో రైతులు వేసిన వేరుశనగపంటకు సరైన ధర లేకపోవడంతో రైతాంగం ఆందోళనలో కొట్టుమిట్టాడుతుంది. వేరుశనగ క్వింటాకు 33 వందల నుండి 38 వందల వరకు ధర ఉండటంతో వేరుశనగ వేసిన రైతులకు కూలీల డబ్బులు కూడా వచ్చె పరిస్ధితిలేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లోని చెన్నారావుపేట,నర్సంపేట, ఖానాపురం, నల్లబెల్లి, దుగ్గొండి, నెక్కొండ మండాలల్లో రైతులు వేసిన వేరుశనగ పంటకు సరైన గిట్టుబాటు ధరను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంలేదని పలువురు రైతులు ధస్రు, సామ్యా, గుగులోతు వీరన్ననాయక్‌తో పాటు పలువురు రైతులంటున్నారు. ఇప్పటికే మార్కెటకు వచ్చిన వేరుశనగపంటకు మద్దతు ధర లేకపోవడంతో రైతులు నానాటికి వేరుశనపంట వేయడానికి వెనుకంజవేస్తున్నారు. నర్సంపేట డివిజన్ నుండి ఎక్కువ శాతం రైతులు మహబూబాబాద్ జిల్లా కేసుముద్రం మార్కెట్‌కు పల్లిని తరలిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కేసముద్రం మార్కెట్‌లో అధికంగా పల్లి అమ్మకాలకు వస్తుందని రైతులు అంటున్నారు. ఈ వేరుశనపంటలకు ప్రభుత్వం పరంగా సరైన ప్రోత్సహం కూడా లేకపోవడంతో ఈ పంటలపై రైతులు ఆసక్తి చూపడం లేదంటున్నారు. సబ్సీడీపై వేరుశనగను వ్యవసాయశాఖ అందించినప్పటికి పంట వేయడానికి రైతులు ఏమాత్రం ఆసక్తి చూపడంలేదంటున్నారు. క్వింటా వేరుశనగను మార్కెట్‌కు తరలిస్తే ఏ ఎ్ నా ్ర త్ ం ధరలేకపోవడం ఆందోళన కల్గిస్తుందని, గత 20 ఏళ్ల క్రితం వందల ఎకరాల్లో వేయాల్సిన వేరుశనగ నేడు వేళ్లపై లెక్కించే విధంగా పంటలు వేస్తున్నారు. భూమిలో విత్తనం నాటిన నాటి నుండి రైతులు కంటికి రెప్పలాగా కాపాడు కుంటున్నామని రైతులంటున్నారు. బూమిలో నుండి వేరుశనగను పీకిన తర్వాత కూలీలకు డబ్బాకు 30 రూపాయలు, మూడు దోష్కిళ్ల వేరుశనగ పెడుతున్నామని, ఈ లెక్కల రైతులకుమిగిలేది ఏమిలేదంటున్నారు. ఎకరం భూమిలో వేరుశనగ పంట వేయడానికి వేరుశనగ చేతికోచ్చె నాటికి సుమారు 4 నుండి 5 వేల ఖర్చు అవుతుందంటున్నారు. ఎకరం భూమిలో వేసిన వేరుశనగా కేవలం 2 నుండి 3 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. ఈ లేక్కన వేరుశనగ పంట వేయడానికి రైతులు అనాసక్తి చూపుతున్నారని రైతులంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వేరుశనగకు మద్దతు దర ప్రకటించినట్లైతే ఎక్కువగా వేరుశనగ పంటలు వేయడం మూలంగా నూనెల ధరలు కూడా ఆకాశం నుండి దిగివస్తాయంటున్నారు. వేరుశగపంట దిగుబడి లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుండి పల్లి నూనేలను దిగుమతి తీసుకోవడంతో అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారని, దీంతో పాటు కల్తినూనేలు కూడా మార్కెట్ విఫణిలో విహరిస్తున్నాయంటున్నారు. ఈ వేరుశనగ పంటలను అధికంగా పండించడానికి తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం పల్లి రైతులకు చేయూతనివ్వాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మిషన్ కాకతీయ పనులకు శంకుస్థాపనలు

పెద్దాపూర్, ఆత్మకూరు పెద్ద చెరువుల పునరుద్దరణ పనులకు శంకుస్థాపన మిషన్ కాకతీయ మూడవ విడత పనుల ప్రారంభం

ఆత్మకూరు, జనవరి 6, మనం న్యూస్: ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్, ఆత్మకూరు గ్రామాల్లోని పెద్ద చెరువుల పునరుద్దరణ పనులకు శనివారం పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి శంకుస్థాపనలు చేశారు. మండలంలోని పెద్దాపూర్ చెరువు పనులకు 1.15 కోట్ల నిధులు కేటాయించి మిషన్ కాకతీయ ఫేస్ 3లో పనులు చేపట్టనున్నారు. అదే విధంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువు పనులకు 2.46 కోట్ల రూపాయలతో పనులు చేపట్టనున్నారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెరువుల పునరుద్దరణ పనులు ప్రారంభం చేసిందన్నారు. మిషన్ కాకతీయ పనుల్లో రెండు దశల్లో పనులు పూర్తి చేశామన్నారు. ఇప్పుడు ఈ రానున్న సీజన్‌లో మూడవ దశలో పనులు చేసి మిగిలి పోయిన చెరువు పనులను పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కోట్లు వెచ్చించి ప్రభుత్వం చెరువుల పునరుద్దరణ పనులు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసిలు రమేష్, సర్పంచ్ నాగేల్లి సామేల్, వరంగల్ గ్రేయిన మార్కేటు ఛైర్మన్



ధర్మరాజు, టిఆర్ఎస్ నాయకులు ఏన్కతాళ్ళ రవిందర్, కానుగంటి సంపత్ కుమార్, మునుకుంట్ల సతీష్, అంఢ్ర విశ్వేశ్వర్ రెడ్డి, రేవూరి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ గ్రామీణం

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



సంగెం, జనవరి 6, మనంన్యూస్ః మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన పోశాల వెంకటలక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు శనివారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తీగల రవీందర్‌గౌడ్‌కు అత్త కావడంతో మురళీధర్‌రావు పరామర్శించారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ జనగాం రమేష్,కక్కెర్ల సంతోష్‌గౌడ్, దేవేందర్, జగన్నాథాచారి, లింగయ్య, నర్సింహానాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించాలి



తరిగొప్పుల, జనవరి 6, మనం న్యూస్ః జనగామ జిల్లా తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డిని జనగామ జిల్లా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా నియమించాలని మండలంలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తీర్మాణించారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి గత 20సంవత్సరాలుగా టిడిపి మండల ఇన్‌చార్జ్‌గా ఉండి అటు పార్టీకి...ఇటు కార్యకర్తలను బలోపేతం చేస్తూ తమ కంటికి రెప్పలా కాపాడుకున్న శ్రీనివాస్‌రెడ్డిని మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మాణించుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అంకం ఆనందం, తలకొక్కుల వెంకటేశం, మచ్చ రాజు, బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో సబ్సిడీపై జింక్ సల్ఫేట్

- ఎఓ శ్రీనివాస్‌రెడ్డి

తరిగొప్పుల, జనవరి 6, మనంన్యూస్ః తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ప్రతి బ్యాగ్ 10కేజీలు ఉండగా వీటిని సబ్సిడీపై రూ.230ల ధరకు ఇస్తున్నామని చెప్పారు. జింక్ సల్ఫేట్ కావాల్సిన రైతులు తమ వెంట పట్టాదారు పాస్ పుస్తకాన్ని, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

ప్రభుత్వపాఠశాలలో స్టేట్‌టీమ్ పర్యవేక్షన

దుగ్గొండి, జనవరి 6, మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల పనితీరును,విధ్యార్థులపై కొనసాగిస్తున్న ఉపాధ్యాయుల వ్యహార శైలీలను కనిపెట్టేందుకు విధ్యాశాఖ స్టేట్‌టీం సభ్యులైన సిహెచ్ శ్రీనువాస్,నాగార్జునలు ఆకస్మికంగా ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించారు. శనివారం మండలంలోని తొగర్రాయ్ ప్రభుత్వ పాఠశాలలైన యంపిపియస్, జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంబందిత ఉపాధ్యాయ సిబ్బందిని గూర్చి వివరంగా తెలుసుకున్నారు. మద్యాహ్నబోజనం, సమయ పాలన,సంబందిత రికార్డులను వారు మరీ అడిగి సవివరంగా తెలుసుకున్నారు.విధ్యార్థుల పట్ల ఉపా. ద్యాయులు అన్యోన్యంగా ఉంటూ మంచి విధ్యను అందించాలని వారు సూచించారు.తప్పని సరి ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి విద్యార్థులకు అన్నివిదాలా న్యాయం చేయాలన్నారు. దీంతో ప్రధానోపాధ్యాయులైన అనంతుల. కుమారస్వామి సంబందిత రికార్డులను వారి ముందుంచడంతో ఆయన పాఠశాలకందిస్తున్న సేవల పట్ల చాలా సంతృప్తిని వ్యక్తం చేసారు. ఉపాధ్యాయులు వీరస్వామి,సంబందిత ఉపాధ్యా యబృందం పాల్గొన్నారు.



శబరిమలకు బయలుదేరిన అయ్యప్పస్వాములు



శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్పస్వాములు

సంగెం, జనవరి 6, మనంన్యూస్ః మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం గురుస్వామి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములు ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరి వెళ్లారు. శబరిమలకు వెళ్లిన అయ్యప్పస్వాములలో కత్తి రమేష్‌గౌడ్, జక్క రమేష్, తిరుపతి, రాజు, చిరంజీవి, కిరణ్, రమేష్, పాపయ్య, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

టీపీటీయఫ్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

దుగ్గొండి, జనవరి 6, మనం న్యూస్ : మండలకేంద్రంలోని యంఆర్‌సి భవణం ఆవరణంలో శనివారం టిపిటియఫ్ (తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్) మండల అధ్యక్షుడు కొక్కొండ రాక్రిష్ణారావు,ఇతర సభ్యులు టిఫిటియఫ్ క్యాలండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈసందర్బంగా రాధాక్రిష్ణారావు మాట్లాడుతూ మధ్యాహ్నబోజనం నాణ్యతను పెంచాలని, మెనూఛార్జీలను పెంచాలన్నారు. సిపియస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని కొనసాగించాలన్నారు.కామన్ స్కూల్‌విదానాన్ని అమలుచేయాలని,పలురకాల డిమాండ్లను ఆయన



ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో మన్నె.రాజమౌళీ, వీరస్వామి, రమేష్, లక్ష్మయ్య, శీతకీర్తి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీకళాశాల అద్యాపకుల జిల్లా కార్యవర్గ ఎన్నిక

నర్సంపేట, జనవరి 06 మనం న్యూస్ : వరంగల్ రూరల్ జిల్లా ప్రభుత్వ డిగ్రీకళాశాలల అధ్యాపకుల నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం స్థానిక జిడిసీలో శనివారం నిర్వహించారు. వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ కె. శ్రీనువాస్, ప్రధానకార్యదర్శిగా భీమ్‌రావు, మహిళా కార్యదర్శిగా శ్రీదేవి, జిల్లా కోశాధికారిగా కోమరయ్యలు ఏకగ్రీవంగా ఎన్ని ఎన్నికల అధికారులు కనకయ్య, విజయపాల్‌లు తెలిపారు.



ఎన్నికైన అధ్యాపకులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

అనుమానాస్పదంగా బాలిక మృతి

కమలాపూర్, జనవరి 6, మనంన్యూస్ః మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పిల్లల కరుణాకర్ మొదటి భార్య శ్రీదేవికి ఇద్దరు కుమార్తెలు. శ్రీదేవి 10సంవత్సరాల క్రితం మృతి చెందింది. దీంతో కరుణాకర్ హారికను ఏడుసంవత్సరాల క్రితం రెండవ వివాహం చేసుకున్నాడు. కరుణాకర్ రెండవ భార్య హారికకు ఒక కుమారుడు. శ్రీదేవి మొదటి అమ్మాయి పేరు కావేరి మండల కేంద్రంలో 10వ తరగతి చదువుతోంది. కాగా శనివారం తెల్లవారు జామున బాత్రూంకి వెళ్లి తిరిగి వచ్చి పడుకుని ఉండగా హారిక చూసేసరికి కావేరి మృతిచెందింది. చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వగా కావేరి మృతిచెందడాన్ని గమనించారు. ఈ విషయం తెలుసుకున్న ఏసీపీ సత్యనారాయణ, సిఐ పుల్యాల కిషన్, ఎస్సై నాగబాబు సంఘటన స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను పరిశీలించారు. కావేరి మెడపై కాటు ఉండటంతో పోలీసులు అనుమానస్పద మృతిగా గుర్తించారు. కాగా కావేరి తండ్రి కరుణాకర్ అయ్యప్పస్వామి మాలాధారణ చేసి శబరిమలకు నాలుగురోజుల క్రితం వెళ్లాడు. కావేరి అమ్మమ్మ పేరాల భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మండల కురుమ సంఘం ఎన్నిక



ఖానాపూర్, జనవరి 6, మనంన్యూస్ః మండల కురుమ సంఘం అధ్యక్షుడిగా మీసం రవీందర్‌ను రాష్ట్ర కురుమ సంఘం నాయకుడు గుండా రవి, జిల్లా నాయకుడు కోరె సుధాకర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షుడిగా పోతరాజు కట్టయ్య, కార్యదర్శి పోతరాజు చిన్నలింగయ్య, కోశాధికారి కడారి కట్టయ్య, కార్యవర్గ సభ్యులుగా రవి, సుధాకర్, వీరయ్య, రాములు, రాంబాబు, దేవేందర్, మండల కోటి, నర్సయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు ప్రదర్శన : ప్రిన్సిపాల్

నర్సంపేట, జనవరి 06 మనం న్యూస్ : నర్సంపేట ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టును విద్యార్థుల కోసం ప్రదర్శించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి తెలిపారు. ఈసందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడానికి పరిశోధనాభిరుచిని పెపొందించుటకు కమీషనరేట్ కళాశాల అధ్యాపకురాలు పద్మ ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. కళాశాల, జిల్లా రాష్ట్ర స్థాయిలో స్టడీ ప్రాజెక్టు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టులు ఆంగ్లము,హిందీ, తెలుగు, గణితం, రాజనీతిశాస్త్రము, అర్థశాస్త్రము, చరిత్ర, వాణిజ్యశాస్త్రం, రసానశాస్త్రం, భౌతికశాస్త్రం,వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం,కంప్యూటర్‌లలో ఈ అంశాలను పొందుపర్చడం జరిగిందన్నారు.ఈ ప్రాజెక్టుల ప్రదర్శనతో విద్యార్థులకు ప్రదమ బహుమతిగా 25 వేలు, ద్వితీయ బహుమతిగా 18 వేలు రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఐక్యూఏసీ జిజ్ఞాస కోఆర్డినేటర్ డాక్టర్ ఈ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశ్వర్లు, అద్యపకులు డాక్టర్ నవీన్, గజానన్, కె. సత్యనారాయణ,పార్థత, ఉమారాణి, జుజాత, అరుణకుమారీ, నరెందర్, శ్రీనువాసు, సూర్యారావు, రమేష్, భీమ్‌రావు,కొమురయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.



జిజ్ఞాస స్టూడెంట్‌తో ప్రిన్సిపాల్

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

బచ్చన్నపేట, జనవరి 6, మనం న్యూస్: మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బండి రాములు (46) టాక్టర్ ఢీకొని మరణించినట్లు సర్పంచి బొడ్డు కిష్టయ్య తెలిపారు. శనివారం బండి రాములు మరియు పుట్ట రమేష్‌లు కలిసి సొంత అవసరాల నిమిత్తం బైకుపై చేరియాలకు వెళ్తుండగా సుంచనకోట గ్రామం దాటిన తరువాత రౌతు లోడుతో వెళ్తున్న టాక్టర్‌ను దాటే సమయంలో ట్రాలీ ముందు భాగం, బైకు వెనుక కూర్చున్న రాములు చొక్కాకి చిక్కుకోవడంతో పడిపోయాడు, ట్రాలీ వెనుక టైర్ తలమీదనుండి వెళ్లగా నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మరణించాడు. రమేష్‌కు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. చేరియాల పీఎస్‌లో కేసునమోదు చేశామని కేసుదర్యాప్తు చేపడుతామని ఎస్ఐ తెలిపినట్లు గ్రామ సర్పంచి తెలిపాడు.ఈ సంఘటన జరగడానికి కారణం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమేనని గ్రామస్తులు రోపిస్తున్నారు. ఎందుకం టే చేరియాలనుండి రోడ్డు మంజూరయనందున ముందుగా కల్వర్టులు కట్టే ప్రపోజల్ ఉంది, కాని సంవత్సరం క్రితమే కల్వర్టులు పూర్తయినాగాని సైడ్లు వదిలేయడంతో బైకు అదుపుతప్పి చనిపోయాడని ఆరోపిస్తునారు. కాంట్రాక్టర్లే దీనికి కారణమని బాధ్యులను శిక్షించాలని రోడ్డుపై బైఠాయించామని తెలిపారు. చేరియాల ఎస్ఐ లక్ష్మణరావు చొరవ తీసుకొని కేసునమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారని తెలిపారు. రాములకు భార్య ఇంటర్ చదువుచున్న కూతురు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. రాములు కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని వారు కోరారు.





రక్తపుమడుగులో రాములు

పెద్దకోడెపాకలో చోరీ



వివరాలు సేకరిస్తున్న ఎస్సై నరేష్‌కుమార్



చోరీ జరిగిన ద్వారం ఇదే..

శాయంపేట, జనవరి 6, మనంన్యూస్ః మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో గురువారం చోరీ జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం...పెద్దకోడెపాక గ్రామానికి చెందిన వావిల్ల సమ్మక్క కూలీ పనికి వెళుతూ కిరాయి ఉన్న ఇంటికి తాళం వేసి వెళ్లింది. అదే రోజు సుమారు సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో వెనక తలుపును తెరచుకుని గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలోని బ్యాగ్, బీరువా నుండి సుమారు 30వేల రూపాయల విలువ గల బంగారు, వెండి ఆభరణాలను, 1500రూపాయల నగదును చోరీ చేయడం జరిగింది. సంఘటనకు సంబంధించి బాధితురాలు వావిల్ల సమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు.

భారీ ఎత్తున నల్లబెల్లం, పటిక పట్టివేత

– నిందుతులపై కేసు, వాహనాలను సీజ్ చేసిన పోలీసులు

పరకాల క్రైం , జనవరి 06, మనంన్యూస్ : పెద్ద మొత్తంలో బెల్లం పటికలను పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం పక్కా సమాచారం మేరకు మండలంలోని నాగారం బీరప్పగుడి వద్ద అక్రమంగా నిజాంబాద్ నుండి కరీంనగర్ హుజురాబాద్ వయా పరకాల మీదుగా భూపాలపల్లికి బులోరో వాహనం నెం. టీఎస్ 17 టీ 0540, ఇండికా కారు ఏపి 02 ఏఈ 9471 వాహనాలలో 1710 కిలోల నల్లబెల్లం, 15 సంచుల్లో 600 కిలోల పటికి, భూపాలపల్లికి చెందిన సన్నాల రఘుపాల్, కామారెడ్డిపల్లి చెందిని పగిడెపల్లి అశోక్, ములుగు, గణపురంకు చెందిన దరంసోత్ రమేష్, ఈర్ల రాజ్‌కుమార్‌లు వాహనాల ద్వారా అక్రమంగా తరలిస్తుండగా మాటువేసి పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వీటి విలువ సుమారు ఒకక్ష ఇరవైవేలు అంచనా ఉంటుందని అన్నారు. ఈ ఘటుకానికి పాల్పడిన నిజాంబాద్ జిల్లాకు చెందిన వాహనం డ్రైవర్ అంతడపు అంజనేయులు పరారికాగా మిగతా వారిని అరెస్టుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవీందర్, రవికిరణ్, ఏఎస్సై, సిబ్బంది తదితరులు ఉన్నారు.



క్వారీగుంతలలో పడి కాడెడ్ల మృతి

డోర్నకల్,మనంన్యూస్: క్వారీల గుట్టల తవ్వకంలో ఏర్పడిన లోతైన గొతుల్లో మెతకు వెళ్ళిన కాడెడ్లు అందులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని చిలుకొయ్యాలపాడులో జరిగింది. రైతులు తమ పశువులను అడవికి మేత కోసం పిట్టల రవీందర్ తనకున్న పశువులను మేతకు తీసుకెళ్ళాడు. అక్కడ గడ్డి కనిపించటంతో పశువులు వేగంగా అక్కడకు చేరుకున్నాయి. క్వారీ ఏరియాలో రక్షణ ఏర్పాటు చేయలేని క్వారీ యజమానుల వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. బాధితుడు తను పెంచుకుంటూ భూమితల్లిని నమ్ముకుని ఈ రెండెడ్లతో వ్యవసాయం చేసుకుంటున్నాని తెలిపారు. మృతి చెందిన పశువుల ధర రూ.లక్షల ఉంటుందని రైతు బోరుమంటున్నాడు.

అక్రమంగా తరలిస్తున్న సబ్సిడీ గొర్రెల పట్టివేత



బయ్యారం,మనంన్యూస్: అక్రమంగా తరలిస్తున్న సబ్సిడి గొర్రెలను శనివారం సీఐ రమేష్ పట్టుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పంపిణి చేసిన 75 గొర్రెలను ఇన్సురెన్స్ ట్యాగ్‌లను తొలగించి టాటాఏస్‌లో తరలిస్తున్న క్రమంలో బయ్యారంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న వాటిని పట్టుకుని వాహనాన్ని గొర్రెలను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైన లబ్దిదారులు ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నీరుగార్చే ప్రయత్నం చేయరాదని, వీటితో ఆర్థింగా ఎదగాలని సూచించారు.

అదుపుతప్పి ఇసుక ట్రాక్టర్ బోల్తా

–పలువురికి గాయాలు

నర్సింహులపేట,మనం న్యూస్ : మండలంలోని రామన్నగూడెం గ్రామా శివారులో అక్రమంగా ఇసుక రావాణ చేస్తూ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తే పడి పలువురికి గాయాలు అయిన సంఘన శనివారం మండలంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని ముంగిమడుగు గ్రామా శివారు పకీరాతండాకు చెందిన వెంకన్న కు చెందిన ట్రాక్టర్ రామన్నగూడెం ఏటినుండి ఇసుక తరళిస్తుండగా డ్రైవర్ స్వామి నిర్లక్ష్యంతో ట్రాక్టర్ బోల్తే పడటంతో ట్రాక్టర్ పైన ఉన్న కూలీలు జామా,సురేష్,నరేష్,వెంకన్నలకు తీవ్ర గాయాలు ఆయ్యాయి.వీరిలో సురేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైనా చికిత్సకోసం వరంగల్ ఎంజీఎం కు తరళించారు.



జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

– వరంగల్ రూరల్ డిఆర్వో హరిసింగ్



జాతీయ ఓటరు దినోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్వో హరిసింగ్

కలెక్టరేట్, జనవరి 6, మనంన్యూస్ః ఈనెల 25న జరుపనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి హరిసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఓటుహక్కు వినియోగంపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని అన్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు కోసం ఫారాలు ఏర్పాటు చేసి 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులకు మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలు 8,9,10వ తేదీలలో మండలస్థాయిలో, 18వ తేదీన నియోజకవర్గస్థాయిలో, 21న జిల్లాస్థాయిలలో నిర్వహించి అందులో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో బహుమతులను అందించనున్నట్లు చెప్పారు. జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించిన వారికి 24వ తేదీన జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పంపించడం జరుగుతుందని అన్నారు. ఇందులో 9,10వ తరగతులు, ఇంటర్మీడియేట్ విద్యార్థులు జూనియర్స్ విభాగంలో డిగ్రీ ఆపై వారిని సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా ఓటరు నమోదుపై ర్యాలీలు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రూరల్ ఆర్డీఓ మహేందర్‌జీ, నర్సంపేట ఆర్డీఓ రవి, ఎఓ రమేష్, ఎలక్షన్ సూపరింటెండెంట్ మహమ్మద్ అలీ, తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు

వరంగల్ అర్బన్

ఇసుకాసురులకు బలైన సాయిలు

– శ్రద్ధాంజలి ఘటించిన గ్రేటర్ వరంగల్ జాక్



వరంగల్ టౌన్, జనవరి 6, మనంన్యూస్ః నిజామాబాద్ జిల్లాలో ఇసుకాసురుల ధన దాహానికి సాయిలు బలయ్యాడని గ్రేటర్ వరంగల్ జాక్ ఆరోపించింది. శనివారం గ్రేటర్ వరంగల్ నగరం స్టేషన్‌రోడ్డులోని గాంధీ విగ్రహం ఎదుట సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం గ్రేటర్ పౌరసంఘాల జాక్ వరంగల్ అర్బన్ జిల్లా కన్వీనర్ గోరంటల శరత్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇసుక మాఫియా చేతిలో బలైపోతున్న కుటుంబాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. ఇసుక దందా మూడు లారీలు ఆరు ట్రాక్టర్లుగా సాగి ఎవరైనా అడ్డోస్తే విచక్షణారహితంగా పొట్టన పెట్టుకున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదో చెప్పాలని ప్రశ్నించారు. మొన్న నేరేళ్లలో ఇసుక లారీలతో ప్రమాదాలు జరుగుతుంటే అక్కడి దళితులు తిరగబడి లారీలను దహనం చేస్తే పోలీసులు కుళ్లపొడిచారు. అసలు ఈ ఇసుక దందా అధికారుల కనుసన్నల్లోనా....ప్రభుత్వ కనుసన్నల్లో జరుగుతుందా అనేది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తాళ్లపెల్లి బాబుగౌడ్, టి-మాస్ నాయకులు దుర్గయ్య, సిపిఐ పార్టీ నాయకులు ఎలగొండ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల లింగమూర్తి, టి-టిడిపి నాయకులు కంద్రాతి రాజు, గ్రేటర్ పౌరసంఘాల నాయకులు చెరుకు నరసింహ, కీసరి చంద్రశేఖర్, చిరంజీవి, శివ తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ వార్డు వెడల్పు చేసి సీసీ రోడ్డు నిర్మించాలని కార్యదర్శికి వినతి

కమలాపూర్, జనవరి 6, మనంన్యూస్: మండలకేంద్రమైన నాల్గవ వార్డులో గల్లి ఇరుకుగా ఉండడంతో అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయని శనివారం వార్డు ప్రజలు కార్యదర్శికి ఆంజనేయులుకి వినతి పత్రం అందజేసారు. నాల్గవ వార్డులో వర్షాకాలంలో గల్లి అంత చిత్తడిగా మారుతుందని ఆవద సమయంలో 108 వాహనం కూడా వెళ్ళలేని పరిస్థితి నెలకొందని,గతంలో అంగన్ వాడి సెంటర్‌కి అప్పటి కలెక్టర్ స్మితా సభర్వాలు అంగన్ వాడి సెంటర్‌ను సందర్శించినప్పుడు గల్లికి కాలినడకన వచ్చిన పరిస్థితి నెలకొందని కావున గల్లిని ఇరుపక్కల వెడల్పు చేసి సిసి రోడ్డును నిర్మించాలని వినతి పత్రంలో కార్యదర్శిని కోరారు.ఈ సందర్బంగా కార్యదర్శి మాట్లాడుతూ గల్లి వెడల్పులో తను చర్య తీసుకోనున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి బాలసాని రమేష్‌గౌడ్,దాసరి రవీందర్, కనుకుంట్ల శ్రీనివాస్, వెల్ది రాము, ఇప్పలపెల్లి బాలరాజు, వెల్ది శ్రీనివాస్, గుండేటి వెంకటేష్, కనుకుంట్ల వంశీ, చేరాల రమేష్‌బాబు, కోడం రవీందర్ తదితరలు పాల్గోన్నారు.



ప్రజావాణిలో పాల్గొననున్న కలెక్టర్

కలెక్టరేట్, జనవరి 6, మనంన్యూస్ః వరంగల్ రూరల్ జిల్లాలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి పాల్గొంటారని వరంగల్ రూరల్ డిఆర్వో హరిసింగ్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10.30గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ప్రజావాణికి జిల్లా అధికారులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని డిఆర్వో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జయముఖిలో ముగిసిన శిక్షణ

చెన్నారావుపేట, జనవరి 06 మనం న్యూస్ : జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజుల పాటు నిర్వహిస్తున్న సెల్‌ఫోర్స్ ఏషియన్‌పియల్ ఫర్ బిజినెస్ స్పెషలిస్ అను శిక్షణాకార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ శిక్షణాకార్యక్రమానికి టాస్క్ ప్రతినిధి భవేశకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలే కాకుండా నూతన అంశాలు, మార్కెట్‌లో ఉపయోగించే సాఫ్ట్‌వేర్‌పై అవగాహన కల్గివుండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈశిక్షణా ద్వారా అమెజాన్,ఫ్లిప్‌కార్డు, ఉద్యోగాలు సాధించవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో టివిఆర్‌కె రెడ్డి, పిరంగయ్య, లోక్‌నాథ్, శ్రవన్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



ముగిసిన శిక్షణలో పాల్గొన్న విద్యార్థినీలు

ఫీజుల నియంత్రణపై తిరుపతి రావు
కమిటీ సిఫారసులు లోపభూయిష్టం

– డీటీఎఫ్ వరంగల్ అర్బన్ అధ్యక్షుడు ఎడవెల్లి సంజీవరెడ్డి



కమలాపూర్, జనవరి 6, మనంన్యూస్: తలకుమించిన భారంతో ఉన్న ఫీజులను నియంత్రించుటకు ఏర్పారిచిన తిరుపతిరావు కమిటీ ఇక ముందు ప్రవేట్ పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసేందుకు అవకాశం కల్పించి తల్లి దండ్రులపై మరింత భారం మోపేలా సిఫారసు చేయాడాన్ని డి.టియఫ్ వరంగల్ జిల్లా శాఖ త్రీవంగా వ్యతిరేకిస్తుందని జిల్లా అధ్యక్షుడు ఎడవెల్లి సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండల భాధ్యులతో కలిసి మండల కేంద్రంలో జడ్‌పిటిసి మారపెల్లి నవీన్‌కుమార్,యంపిపి లాండిగే లక్ష్మన్‌రావు,మండల విద్యాధికారి ఇ. రాంకిషన్‌రాజు నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ తిరుపతిరావు కమిటీ సిఫారసు ప్రకారం ప్రతి విద్యాసంవత్సరానికి ప్రవేట్ పాఠశాలలు పది శాతం ఫీజులు పెంచకోవచ్చని, దానికి ప్రభుత్వం అనుమతి అవసరం లేదని ఎందుకంటే పది శాతం కన్నా ఎక్కువ పెంచుకోవలంటే జోనల్ కమిటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని తెలపడం, ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల దోపిడికి ఊతమిచ్చినట్లు అవుతుందని ఇలాంటి లోపభూయిష్టమైన సిఫారసులు రద్దు చేయాలని డిటియఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో మొత్తం 11262 ప్రవేట్ పాఠశాలుంటే కేవలం 4500 పాఠశాలలే గత మూడేళ్ళ ఆదాయ వ్యయాలను సమర్పించడం ద్వారా ప్రభుత్వం పట్ల ప్రవేట్ య్యాజమాన్యల నిర్లక్ష్యం తెలుస్తుందని ఐనను సంబంధిత అధికారులపై ఎందుకు చర్య తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు,మండల కమిటీ భాద్యులు పిడబ్ల్యూసి పవన్‌కుమార్,సదాశివుడు,సురేందర్, రఘు,జిల్లా ఉపాధ్యక్షులు బి. అంజనీదేవి, ఎ.జయప్రకాశ్, సర్పంచ్ శనిగరపు సమ్మయ్య తదితరలు పాల్గోన్నారు.

పది మంది వృద్దులకు కంటి ఆపరేషన్లు : లయన్స్‌క్లబ్

నర్సంపేట, జనవరి 6 మనం న్యూస్ : నర్సంపేట లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో పది మంది వృద్దులకు కంటి అపరేషన్లు చేయించడం జరిగిందని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.భరత్‌రెడ్డి తెలిపారు. అపరేషన్లు చేయించుకున్న వారందరికి రాకపోకల ఖర్చుతో పాటు ఇతర సౌకర్యాలను కూడాకల్పించడంజరిగిందన్నారు. అపరేషన్లు చేయించుకున్న వృద్దులకు కంటి ఆద్దాలతో పాటు, వారికి బి.క్యాంప్లెక్స్ మందులకు కూడా ఇవ్వడం జరిగిందనానరు. లయన్స్‌క్లబ్ ఇప్పటి వకు 106 మంది వృద్దులకు ఆపరేషన్లు చేయించడం జరిగిందని, మరో 120 మందికి ఆపరేషన్లు చేయించాల్సి వుందని భరత్‌రెడ్డి వివరించారు.ఈకార్య క్రమంలో ఐఎంఎ అద్యక్షుడు డాక్టర్ రాజేశ్వర్‌రావు, ప్రసాద్, శ్రీనువాస్‌లతో పాటు పలువురు వృద్దులు పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి తాళం

- ఎలుకలు,పిల్లులు,పాములకే నిలయమైంది
- మూడు సంవత్సరాలుగా ఫస్ట్ ఎన్ఎం పోస్ట్ ఖాళీ
- స్వచ్ఛ్‌భారత్‌కు వ్యతిరేకంగా చుట్టూ పిచ్చిమొక్కలే
- 3,4ఏళ్లుగా సానిటేషన్‌ఫండ్స్ రావడంలేదట



తాళంవేసివున్న ఉపకేంద్రం.

ఉపకేంద్రంలో నిర్జీవంగా పడివున్న ఎలుక.

దుగ్గొండి, జనవరి 6, మనం న్యూస్ : స్థానికులతోపాటు చుట్టుగ్రామాలకు చెందిన ప్రజలు ఆనా రోగ్యం బారినపడకుండా ఉండేవిదంగా, వైద్యసేవలను అందించేందుకు గాను ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రభుత్వం నెలకొల్పగా అట్టి ప్రాథమిక ఆరోగ్య ఉపకేం ద్రానికే అనారోగ్యంపాలైన చందంగా చుట్టూ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛభారత్‌కి వ్యతిరేకంగా పిచ్చిమొక్కలతో నిండి ఉండడమేకాకుండా ఆఉపకేంద్రానికి ఎప్పుడూ తాళంవేసి ఉండడంతో అపరిశుభ్రమైన వాతావరణంలో ఎలుకలకు, పిల్లులకు, పాములకు, నిలయంగా వాటి జీవనానికి మంచి స్థావరంగా మారడమేకాకుండా ఉపకేంద్రంలోపల నిర్జీవంగా పడివున్న ఎలుకల అవశే షాలు మండలంలోని కేశవాపురం పిహెచ్‌సి పరిదిలోగల నాచినపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో శనివారం (మనం న్యూస్) కంటపడింది. మండలకేంద్రంలో ప్రభుత్వపరమైన ఉపకేంద్ర భవణాలులేక కిరాయి కొంపల్లో కొనసాగిస్తుంటే ఇక్కడ మాత్రం ప్రభుత్వం లక్షలువెచ్చించి నిర్మించిన ఉపకేంద్రభవణంని ప్రభుత్వ వైద్యసిబ్బంది వాడుకోవడంలో మాహానిర్లక్షంగా వ్యవహరిస్తున్నారు.దీనికి పర్యావసానంగా ఉపకేంద్రంలో ఎలుకలు మృతిచెందిన అవశేషాలనుండి చుట్టూవున్న ఇల్లల్లోకి దుర్వాసన వీస్తుండడంతో ఇక్కడి వారు భరించుకోలేక నానాఇబ్బందులు పడుతున్నామనే సమాచారాలు వస్తున్నాయి. ప్రజలకోసమని ఓఆర్‌యస్ కాటన్లను హెల్త్‌సూపర్‌వజర్లకు, ఎన్ఎం, ఆశాలకు పంచమని పంపిణీ ప్రభుత్వంచేస్తే వాటిని నిల్వఉంచి పాడుబడ్డ ఉపకేంద్రంలో ఓమూలన పడేసి ఉన్న ఓఆర్‌యస్ కాటకా టన్లు నిరుపయేగంగా మిగిలి ఉన్నాయి. నిల్వ ఉన్న ఓఆర్‌యస్ పాకెట్లను ప్రజలు సేవిస్తే వారికి వేరేవిదమైన సైడ్ఎఫెక్ట్‌లు వచ్చే అవకాశాలు కూడా చాలా మెండుగానే ఉన్నాయి. ఆసలు ఈఓఆర్‌యస్ కాటన్లకు ఎక్స్‌పైర్ డేట్ ఉందేమోన్న అనుమానాలు కూడా కొంతమంది వ్యక్త పరుస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా వైద్యశాఖాధి కారులు ఈ ఉపకేంద్రానికి తాళంవేయకుండా ఎఎన్ఎంల తో,ఆశాలతో,స్థానికులకు అందుబాటులో ఉండేవిదంగా చూసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. హెల్త్‌సూపర్ వేజర్‌కూడా ఎప్పటికప్పుడు వచ్చి ఉపకేంద్రాన్ని పర్యవే క్షించాలని వారుడిమాండ్ చేస్తున్నారు.



ఎవరికి పంచని ఓఆర్‌యస్ పాకెట్ల కాటన్లు.

సెకండ్ ఎఎన్‌యం – లలిత వివరణ

నేను కాంట్రాక్ట్ పద్దతిలో ఎఎన్‌యంగా వైద్యసేవలు అందిస్తున్నాను, నాసొంత జీతంలోంచి ఎన్నోసార్లుగా ఉపకేందంలో మరియు చుట్టు పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచేందుకు ఖర్చుచేసాననిఆమె అంటున్నారు.

ఆశా కార్యకర్త లలిత : ప్రభుత్వం ప్రకటించిన పెంచిన జీతాన్ని నేటికి మాకు అందించకుండా మేము చేసిన పనితనాన్ని బట్టే జీతాని లెక్కకట్టి ఇస్తామనడంతో మేము మాసేవలు ఎట్టికేనా అన్న దీన పరిస్థితిలో ఉన్నామని అయినప్పటికి ఈఉపకేంద్రానికి ఎన్నోసార్లు మాతో ఎఎన్ఎంలు హెల్త్‌సూపర్‌వేజర్లు శ్రమదానాన్ని కూడా చేయించారని అన్నారు. పెంచిన జీతాన్ని పంపిణీ చేసినా మాకు మరింత ఉల్లాసం ఉండునని మేమెందుకు శ్రమదానం చేయాలని ఆవేదన వ్యక్తం చేసారు.

ఉపకేంద్రాన్ని పట్టించుకోవడంలేదు

హెచ్ఇవొ సంపత్‌రావ్

మూడు,నాలుగు సవంత్సరాలుగా ఉపకేంద్రాలకి మెడికల్ డిపార్ట్‌మెంట్‌నుండి సానిటేషన్ ఫండ్స్ రాలేదని, అందులో ఫస్ట్ ఎఎన్ఎం మూడేల్లుగా ప్రమేషన్ మీద వెల్లిందని అందుకే ఉపకేంద్రాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. నాచినపల్లిలోనే ప్రభుత్వ ఉపకేంద్ర భవణం ఉందన్నారు. మిగతా ముద్దునూరు, లక్ష్మీపురంలోని ఉపకేంద్రాలు కిరాయితోనే నడుస్తున్నాయన్నారు.ఉపకేంద్రాన్ని శుభ్రంగా గ్రామపంచాయితీ వారు చూసుకోవాలి, ఈగలు, దోమలు వ్యాదులు ప్రజలకు సోకకుండా వైద్యసిబ్బంది చూసుకుంటుందన్నారు.అంతవరదాక ఉపకేంద్ర పరిస్థితి అంతేనన్నట్లుగా భదులిస్తున్నారు. ఏదేమైనా అరకొరగా నెలకొన్న వైద్య సిబ్బందిలేక ఒక భాగమైతే నిస్పక్షపాతంగా వైద్యసేవలను అందించాలనే సంకల్పం సంబందిత వైద్యఅధికారులవద్ద లేదన్నది తేటతెల్లమౌవుతున్నది.

బ్రహ్మోత్సవాలకు కొత్తకొండ వీరన్న ముస్తాబు



వీరభద్రస్వామి

భీమదేవరపల్లి, జనవరి 6, మనం న్యూస్ః ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు కర్నాటక, మహరాష్ట్రల నుండి లక్షల సంఖ్యలో తరలి వచ్చి భద్రకాళీ సమేత వీరభద్రున్ని దర్శించుకోని మొక్కులు చెల్లించుకుంటారు. జాతరకు విచ్చేసే భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితెల సతీష్‌కుమార్ ఆలయకమిటి, అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. మౌళిక వసతుల కల్పనకు ఇటు జిల్లా కలెక్టర్, దేవాదాయశాఖ అధికారులు నిధులను మంజూరు చేశారు. జనవరి 10నస్వామి వారి కళ్యాణంతో మొదలైయ్యే బ్రహ్మోత్సవాల ఘట్టం నెల రోజుల పాటు బ్రహోత్సవాలకు జనజాతర కొనసాగుతుంది.

మౌళిక వసతులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి.......

తెలంగాణ రాష్ట్ర ఏర్పాడ్డాకా కొత్తకొండ జాతరపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎమ్మెల్యే సుమారు కోటి రూపాయలతో టూరిజం సహకారంతో హరిత హెటల్ మంజూరై నిర్మాణ దశలో ఉన్నది. తాగునీరుకై ఆలయాన్నిఆనుకొని మూడు బోర్లు వేసి ట్యాంకుల నిర్మాణం చేపట్టారు. కలెక్టర్ చోరవతో శాశ్వతంగా 20టాయిలేట్ల నిర్మాణం పూర్తి అయింది. సుమారు రూ.5లక్షలతో ఆలయ లోపల, వెలుపల డ్రైయినీజీల నిర్మాణం అధికారుల ప్రతిపాదనలు సిద్ధం చేయడం ఎమ్మెల్యే మంజూరు చేయడం త్వరితిగతిన జరుగుతున్నాయి. ఈనెల జరిగే కళ్యాణం రోజున దాతల సహకారంతో నిర్మించిన దుకాణ సముదాయాలను ప్రారంభించనున్నారు.

40 సీసీ కెమరాలతో జాతర పర్యవేక్షణ...

ఎస్సై డ్యాగల రమేష్

సమ్మక్క జాతర ముందు జరిగే పల్లె జాతర కావడం, జాతరలో ఎడ్ల బండ్ల ప్రదర్శన లక్షలాది భక్తులు కోరమీసాల స్వామి నిజదర్శనం కోసం వస్తుండటంతో జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 40 సిసి కెమరాలు ఇతర పోలీసులు బందోబస్తుతో జాతర పర్యావేక్షణ జరుగుతుంది.

బైపాస్ రోడ్డు ఏర్పాటుతో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

కొత్తకొండ మీదుగా మల్లారం, ధర్మారం, వేలేరు గ్రామాలకు వెళ్ళాల్సి ఉండటం వాహనాలతో తరచూ జాతర సందర్భంగా గంటల తరబడి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడేవి. హెచ్‌పి పెట్రోల్ ఆనుకొని పోలాల మీదుగా చంటయ్యపల్లి గ్రామం వరకు బైపాస్ రోడ్డు శాశ్వతంగా నిర్మించే ఏర్పాట్లు చేస్తుండటంతో వివిధ గ్రామల్లోకి వెళ్ళె ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.

ఆలయభివృద్ధికి కృషి చేస్తున్న వారికి కృతజ్ఞతలు

చైర్మెన్ మార్పాటి మహేందర్‌రెడ్డి



వీరభద్రస్వామి ఆలయానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఎంపి వినోద్‌కుమార్ నిధులు మంజూరు చేస్తు ఆలయ అభివృద్ధికి సహకరించడం దాతలు ముందురావడం పట్ల ఆలయ కమిటి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి

ఈవో హరిప్రకాశ్‌రావు



ఈ నెల 10 నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆలయ ఈవో హరిప్రకాశ్‌రావు అన్నారు. ఆలయ కమిటీ సిబ్బంది,అర్చకులు, అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు సహకరించి బ్రహోత్సవాల విజయవంతానికి కృషి చేయాలన్నారు.



భద్రకాళీ అమ్మవారు



నూతన రంగులతో నందీశ్వరుడు



తాగునీటికోసం బోరు మోటార్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలి



విద్యార్థులకు కేసిఆర్ కాస్మోటిక్ కిట్స్‌ను అందచేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గడ్, జనవరి 6, మనం న్యూస్ : విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్య సాధనకు కృషి చేయాలని మాజీ డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే డాతాటికొండ రాజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు శనివారం కేసిఆర్ కాస్మోటిక్స్ కిట్‌లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందచేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. సన్నబియ్యంతో అన్నం, ఉచిత పుస్తకాలు, దుస్తులను ఇవ్వడమే కాకుండా విద్యార్థుల్లో శారీరక ఎదుగుదలకు మాంసాహారం, గుడ్లు పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. బాలికలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. లక్ష్య సాధనకు పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరుతీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి గుజ్జరి స్వరూప, సర్పంచ్ దేవరాయ స్వరూప, ఎంపిటీసిలు సోమలక్ష్మి, భారతమ్మ, ఎంపిడీవో రవీందర్, ప్రిన్సిపాల్ సమత, తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

మండల కేంద్రంతో పాటు, సాగరంలో ఉపాధిహామీ నిధులతో 10లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మశాన వాటిక నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజయ్య శనివారం శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అంతే కాకుండా రైతులకు 24గంటల నిరంతర విద్యుత్, ఎకరాకు నాలుగు వేలు, సాగునీటి కోసం చెరువులను మరమ్మత్తులు, గిట్టుబాటు ధర వంటి కార్యక్రమాలు చేపడుతూ రైతును రాజు చేసే దిశగా ప్రభుత్వం వ్యవసాయరంగానికి పెద్ద పీఠవేస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, వృద్యాప్య, వితంతు, ఒంటరి మహిళలకు పింఛన్లు వంటి పథకాలను ప్రవేశపెట్టి కేసిఆర్ దేశంలోనే మొదటిస్థానంలో నిలిచారని పేర్కొన్నారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఎంపిపి గుజ్జరి స్వరూప, సర్పంచ్ స్వరూప, ఎంపిటీసిలు సోమలక్ష్మి, భారతమ్మ, సాగరం సర్పంచ్ వట్టి ఇన్నారెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, కోఆప్షన్ మెంబర్ నజీర్, ఎంపిడీవో రవీందర్, ఏపివో సుబ్రమణ్యం, నాయకులు గుజ్జరి రాజు, మంచాల ఎల్లయ్య, స్వామినాయక్, గుడ్డేటి యాదమ్మ, ఆకారపు యాకయ్య, సోమశేఖర్, జ్యోతి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



స్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

- ముక్కుమూసుకుంటున్న ప్రయాణీకులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



బస్టాండ్‌కి వెళ్ళాలంటే భయం

వర్ధన్నపేట, జనవరి 6, మనంన్యూస్ః వర్ధన్నపేట మడలంకేంద్రంలోని ఆర్‌టిసీ బస్‌స్టాండ్ ఆవరణం చుట్టూ దిబ్బాళ్ళా పారిశుద్యం పేరుకుపోయి నిత్యం ప్రయాణీకులకు దర్శనమిస్తున్న పరిస్దితి మండలకేంద్రంలో ఎదురౌతుంది.శనివారం బస్టాండ్ ఆవరణంలో నిత్యం రద్దీగాతిరుగు ప్రదేశమైన ప్రాంతంలో ప్రయాణీకులు,స్దానికులు పారిశుద్యం వల్ల రోజురోజు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్దితి ఎదురౌతున్నట్లు ఆరోపిస్తున్నారు.వర్ధన్నపేట మండలంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు వారివారి నిత్యవసరాలకొరకు తప్పనిసరిగా వర్ధన్నపేటకు విచ్చేస్తుంటారు. బస్సుదిగాలన్నా... ఎక్కాలన్నా ...ముక్కుమూసుకోవలసిందేనని ప్రయానికులు తెలిపాడు.ఆర్టిసీ అధికారులు అందుభాటులోలేక సంబందిత అధికారుల అలస్వంతో బస్టాండ్ అబీవృద్ధి అంతలోనే ఆగిపోతున్నట్లు విమ ర్శలు వినిపిస్తున్నాయి. అందుకు నిదర్శనం గా బస్టాండ్ చుట్టూ గుంతలమయంగా మారిన రోడ్లు మండ లంలోని బస్టాండ్‌లో అన్నీ అవాంతరాలే...



ముక్కుమూసుకుంటున్న ప్రయాణీకుడు

పనిచేయని మరు గుదొడ్లు....ప్రభుత్వం ఒకవైపు కోట్లరూపాయలు వెచ్చించి మరుగుదోడ్ల నిర్మాణం పై కసరత్తు కొనసాగిస్తుంటే ప్రయాణీకులకు అందుభాటులో నిత్యవసారల కొరకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లపై పట్టింపు కరువైందని ఆరోపణలు. కానరాని అధికారులు... బస్టాండ్ ఆవరణంలో నిత్యం ప్రయాణీకులు ,స్దానికులు పడుతున్న ఇబ్బందులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు లేక..ప్రజాప్రతినిధులు పట్టించుకోక ప్రజలు అరాకొర వసతులతో అవస్తలు పడుతున్నట్లు ఆరోపణలు వెళ్ళడౌతున్నాయి.

చర్యలు తీసుకోవాలి...ప్రయాణీకులు...

అస్తవ్యస్దంగా వున్న రోడ్లు,మరుగుదోడ్ల,పారుశుద్యపై సంబందిత అధికారులు తక్షణమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కురవి వీరభద్రస్వామిని దర్శించుకున్న మెదక్ ఏఎస్పీ

- భారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికిన నాగరాజు యువసేనా
- మానుకోట జిల్లా జాగృతి ఆధ్వర్యంలో ఘనస్వాగతం
- పలువురిని పరామర్శ, ఆర్థిక సహాయం

మహబూబాబాద్,మనంన్యూస్: గతంలో మహబూబాబాద్ డీఎస్పీగా సంవత్సర కాలం పాటుపని చేసి డివిజన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు గుడుంబా రహిత డివిజన్‌గా తీర్చిదిద్ది డివిజన్లోని ప్రజల మనస్సు చురగొని ప్రస్తుతం మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీగా పని చేస్తున్న డి.నాగరాజు శనివారం కురవి వీరభద్రస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు ఏఎస్పీకి శాలువా కప్పి సత్కరించారు. ఆలయం బయటకు వచ్చిన వెంటనే నాగరాజు యువసేనా మరియు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి ఆధ్వర్యంలో బారీ ఎత్తున స్వాగతం పలికారు. మానుకోట నియోజకవర్గానికి చెందిన సుమారు 400 మంది యువకులు 300 బైక్‌లతో వచ్చి ఏఎస్పీ నాగరాజు మానుకోట రాజకీయాల్లోకి రావాలని కోరారు. కురవిలో బైక్ ర్యాలీని విధుల వెంట చూసిన వారందరు ఏం జరుగుతుందోనని అడిగి తెలుసుకోవటం కనిపించింది. అనంతరం ఏఎస్పీ నాగరాజు మాట్లాడుతూ ఈ డివిజన్‌లో సంవత్సరం పాటు డీఎస్పీగా పని చేసినప్పటికి ఇక్కడ ప్రజలు నాకుఇచ్చిన మద్దతుతో గుడుంబాను పూర్తిగా నివారించగలిగామని కాకపోతే గుడుంబా వృత్తిని మానేసిన వారికి పునరావాసం కల్పించాలని అనుకునే లోపే బదిలీ జరిగిందని దానికి కొంత బాధపడుతున్నానని అన్నారు. ఈ మధ్య రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని మీడియా వారు ప్రశ్నించటంతో దేవుని ఆశీస్సులు ఉంటే ఏదైన జరుగవచ్చని ఇంకా ప్రజలకు సేవా చేయాలని ఉందని కాకపోతే రాజకీయాలు, ఉద్యోగం వేరువేరని ఇంకా నాకు 5 సంవత్సరాలకుపైగా సర్వీసు ఉందని భవిష్యత్‌లో నాన్‌క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందుతానని తెలిపారు.

– మానుకోటలో ఆనాధశ్రమం సందర్శన

పట్టణంలోని సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయం దగ్గర ఉన్న ఆశాభవన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విక్టోరియా, విజయ్‌కుమార్‌లను అభినందించారు. నేను ఇక్కడ డీఎస్పీగా పని చేసిన కాలంలో చిన్నగుడిసెలో అనాధ పిల్లలను పోషించే వారని, వారి సేవలు చాలా అమూల్యమైనవని వారికి ప్రతి ఒక్కరు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు. అప్పట్లో నేను కొంత ఆర్థికంగా సహాయం చేశానని బదిలీ కావటంతో కొంత బాధపడినానని మరల ఇప్పుడు నూతనంగా బిల్డింగ్ నిర్మించి 15 మంది అనాధా విద్యార్థులను పోషించటం అనందంగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా వారికి క్వింటా బియ్యం ఉచితంగా అందజేశారు. అనంతరం నిర్వాహకులు విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఏఎస్పీ నాగరాజు మాకు ప్రతి నెల సహాయం చేస్తారని వారి స్ఫూర్తితో ఇంకా ముందుకెళ్తున్నామని తెలిపారు. మహబూబాబాద్ పర్యటన అనంతరం గూడూరు మండలంలో అయోధ్యపురం గ్రామంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి తండ్రి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి, అగ్రంశెట్టి సిద్దార్థరెడ్డి, రేవంత్‌రెడ్డి, జాగృతి నాయకులు మైలా చంద్రమౌళి, మట్ట చిన్నసైదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాగరాజు యువసేనా

ఆదివారం
7 | జనవరి
2018
www.manamnews.com
మనం మార్గం



సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

జాబ్ పాయింట్

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

సిండికేట్ బ్యాంక్.. దేశవ్యాప్తంగా ఉన్న తన బ్రాంచ్‌ల్లో 500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపికైనవారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1 హోదాల్లో పీవోగా నియామకం కల్పిస్తారు.

- **పోస్టు - ఖాళీలు:** పీవో - 500 (అన్‌రిజర్వుడ్ - 252, ఓబీసీ - 135, ఎస్సీ - 75, ఎస్టీ - 38)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** 2017 అక్టోబర్ 1 నాటికి 20 -28 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్ష రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆబ్జెక్టివ్ టెస్ట్, మరొకటి డిస్క్రిప్టివ్ టెస్ట్. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో భాగంగా రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్ అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఇస్తారు. తప్పుగా గుర్తించిన ప్రశ్నలకు నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. రెండు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి రెండు ప్రశ్నలు 50 మార్కులకు ఇస్తారు. దీన్ని అర్హత పరీక్షగా మాత్రమే పరిగణిస్తారు. దీనికి కేటాయించిన సమయం 30 నిమిషాలు. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైనవారిని మౌఖిక పరీక్ష, బృంద చర్చకు ఎంపిక చేస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **రెండు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ.100, మిగిలిన అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** **www.syndicatebank.in**



టీఎస్ ట్రాన్స్‌కోలో 1604 పోస్టులు

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ (టీఎస్ ట్రాన్స్‌కో) 1604 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్‌ఎం) - 1100, సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) -174, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) - 330 (ఎలక్ట్రికల్-250, సివిల్ - 49, టెలికాం - 31)
- **వేతన శ్రేణి:** జేఎల్‌ఎం - రూ.15,585-రూ.25,200; సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ - రూ.20,535-రూ.41,155; ఏఈ-రూ.41,155-రూ.63,600.
- **అర్హతలు: జేఎల్‌ఎం:** పదో తరగతి/తత్సమానంతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణత.
- **సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్):** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా/తత్సమానం
- **ఏఈ:** సంబంధిత విభాగాలను బట్టి ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/సివిల్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/ఏఎంఐఈ ఎగ్జామినేషన్‌లో సెక్షన్ 'ఎ', సెక్షన్ 'బి' ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయసు:** జేఎల్‌ఎంకు 18-35 ఏళ్లలోపు; సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఏఈ పోస్టులకు 18-44 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష ఆధారంగా ఉంటుంది. జేఎల్‌ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులకు 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఎ, బి ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు ఇస్తారు, ఇందులో జేఎల్‌ఎంకు ఐటీఐ, సబ్ ఇంజనీర్‌కు డిప్లొమా ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్ -బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ రెండు పోస్టులకూ ఉమ్మడిగా ఉంటుంది. ఇందులో 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఏఈ పోస్టులకు రాతపరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో నిర్వహిస్తారు. ఇందులోనూ రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో సంబంధిత విభాగం నుంచి 80 ప్రశ్నలు, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- **గమనిక:** జేఎల్‌ఎం పోస్టుల అభ్యర్థులకు పోల్/టవర్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 + ఎగ్జామినేషన్ ఫీజు - రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు ఎగ్జామినేషన్ ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **జేఎల్‌ఎం పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **సబ్ ఇంజనీర్ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 5, 2018
- **ఏఈ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** **tstransco.cgg.gov.in**

ఎయిమ్స్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)
- **వ్యవధి:** నవంబర్ 2020 వరకు
- **వేతనం:** నెలకు 28,000తోపాటు 24 శాతం హెచ్ఆర్ఏ
- **అర్హత:** ఎంఎస్సీ (లైఫ్ సైన్సెస్), నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పరిశోధన అనుభవం. మాలిక్యులర్ బయాలజీ, మైక్రోరరీ ఆర్ఎన్ఏ ప్రొఫైలింగ్ తదితర అంశాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** **www.aiims.edu**

సీఐఎస్ఎఫ్‌లో 118 పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) .. స్పోర్ట్స్ కోటాలో 118 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

1. **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్):** 31 పోస్టులు

- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ
- **వయోపరిమితి:** 20-25 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 170 సెం.మీ, ఛాతీ - 80-85, మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.

2. **హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ):** 87 పోస్టులు

- **అర్హత:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయోపరిమితి:** 23 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 167 సెం.మీ, ఛాతీ - 81-86, మహిళలు 153 సెం.మీ ఎత్తు ఉండాలి.
- **వైద్య ప్రమాణాలు:** రెండు పోస్టులకు అభ్యర్థులు ఎలాంటి దృష్టి దోషం లేకుండా ఉండాలి.

విభాగాలు - ఖాళీలు

1. **అథ్లెటిక్స్ (మెన్):** 10 పోస్టులు
2. **అథ్లెటిక్స్ (ఉమెన్):** 10 పోస్టులు
3. **బాక్సింగ్ (మెన్):** 4 పోస్టులు
4. **బాక్సింగ్ (ఉమెన్):** 5 పోస్టులు
5. **బాస్కెట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
6. **ఫుట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
7. **జిమ్నాస్టిక్స్ (మెన్):** 3 పోస్టులు
8. **హాకీ (మెన్):** 6 పోస్టులు
9. **జూడో (మెన్):** 5 పోస్టులు
10. **జూడో (ఉమెన్):** 5 పోస్టులు
11. **షూటింగ్ (మెన్):** 10 పోస్టులు
12. **షూటింగ్ (ఉమెన్):** 6 పోస్టులు
13. **స్విమ్మింగ్ (మెన్):** 8 పోస్టులు
14. **వాలీబాల్ (మెన్):** 10 పోస్టులు
15. **రెజ్లింగ్ (మెన్):** 6 పోస్టులు
16. **వెయిట్ లిఫ్టింగ్ (మెన్):** 5 పోస్టులు
17. **వెయిట్‌లిఫ్టింగ్ (ఉమెన్):** 5 పోస్టులు

- **ఎంపిక:** సంబంధిత క్రీడా ఈవెంట్‌లో ట్రైల్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, ఫైనల్ సెలెక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.100. ఎస్సీ, ఎస్టీలకు, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తి చేసిన దరఖాస్తులను, సర్టిఫికెట్లను నోటిఫికేషన్‌లో సూచించిన చిరునామాలకు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 25, 2018
- **వెబ్‌సైట్:** **http://www.davp.nic.in/**

యూపీఎస్సీలో వివిధ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలో అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు - ఖాళీలు:

1. **అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్:** 4 పోస్టులు
2. **అసిస్టెంట్ డైరెక్టర్:** 3 పోస్టులు
3. **డిప్యూటీ డైరెక్టర్:** 1 పోస్టు
4. **అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్):** 1 పోస్టు

- **వయోపరిమితి:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు 40 ఏళ్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు 35 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్‌కు 43 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు 55 ఏళ్లు మించరాదు.
- **అర్హతలు:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ మీడియంలో చదివుండాలి. హిందీ స్టెనోగ్రఫీలో ఏడాది డిప్లొమా చేసి ఉండాలి. డిప్యూటీ డైరెక్టర్ పోస్టుకు బీటెక్ లేదా బీఈ ఉత్తీర్ణత లేదా తత్సమానం. అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుకు బీఈ/బీటెక్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** రూ.25 ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/ఆన్‌లైన్ విధానం/నగదు చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/మహిళలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 11, 2018
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

ఎన్ఐటీ - పాట్నాలో టీచింగ్ పోస్టులు


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - పాట్నా.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అసిస్టెంట్ ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/ప్రొఫెసర్
- **మొత్తం ఖాళీలు:** 122
- **ఖాళీలున్న విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.

వేతన శ్రేణి:

- **అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్):** రూ.15,600- రూ.39,100, గ్రేడ్ పే- 6000
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** రూ.15,600-రూ.39,100, గ్రేడ్ పే- 8000
- **అసోసియేట్ ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-9500
- **ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-10500
- **ప్రొఫెసర్ (హెచ్ఏజీ):** రూ.67,000 - రూ.79,000
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాల జత చేసి ద డైరెక్టర్, ఎన్ఐటీ పాట్నా, అశోక్ రాజపాత్, పాట్నా-800005కు స్పీడ్/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.600, ఎస్సీ, ఎస్టీలకు రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 22, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేది:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.nitp.ac.in

నిమ్‌హాన్స్‌లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్.. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** 4
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** నెలకు 60,000
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు 500
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును, సర్టిఫికెట్లను 'ది రిజిస్ట్రార్, ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్, పీబీనెంబర్ 2900, హోసూర్ రోడ్, బెంగళూరు-560029, ఇండియా' కు పంపాలి. ■ **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 20, 2018
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎస్‌బీఐలో 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్యూటీ మేనేజర్/మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- **అర్హత:** సీఏ/సీఐఎస్ఏ ఉత్తీర్ణత. ఏదైనా బ్యాంకులో కనీసం రెండేళ్ల పని అనుభవంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **రాత పరీక్ష తేది:** ఫిబ్రవరి 25, 2018
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** 600
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 28, 2017
- **వెబ్‌సైట్:** www.sbi.co.in

ఈసీజీసీలో 32 పీవో పోస్టులు

ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీజీసీ) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)**
- **మొత్తం పోస్టులు:** 32
- **విభాగాల వారీ ఖాళీలు:** అకౌంట్స్-5, లీగల్-5, కంపెనీ సెక్రటరీ 1, యాక్చుయరీ-2, ఐటీ-2, ఎకనామిక్స్-2, కామర్స్-3, జనరలిస్ట్- 12.
- **అర్హత:** బీఈ/బీటెక్/ఎంసీఏ/ఎంఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఏసీఎస్/ఎల్ఎల్‌బీ/ఎల్ఎల్ఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.
- **వేతన శ్రేణి:** రూ.32,795 - రూ.55335
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 15, 2018
- **ఆన్‌లైన్ పరీక్ష:** ఫిబ్రవరి 2018
- **వెబ్‌సైట్:** www.ecgc.in



ఎన్ఐటీ సూరత్‌లో టీచింగ్ పోస్టులు

సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - సూరత్.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు:** 19
- **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/అప్లైడ్ ఫిజిక్స్/అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమానిటీస్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి దానికి ఇతర సర్టిఫికెట్ల నకళ్లను జత చేసి 'ద రిజిస్ట్రార్, సర్దార్ వల్లభాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్-395007, గుజరాత్'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** http://www.svnit.ac.in/

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- మొత్తం పోస్టుల సంఖ్య: 125
- **అర్హత:** పీజీ, పీహెచ్‌డీపాటు నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ తీసుకుని ఇతర ధ్రువపత్రాలు జత చేసి 'రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-517502' కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** ఫిబ్రవరి 2, 2018
- **వెబ్‌సైట్:** https://www.svuniversity.edu.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్.. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గెస్ట్ ఫ్యాకల్టీ - 07

- **అర్హత:** ఎంబీఏ/పీహెచ్‌డీతోపాటు సంబంధిత రంగంలో పదేళ్ల అనుభవం ఉండాలి. ■ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** పూర్తి వివరాలతో కూడిన సీవీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డాక్టర్ సీఆర్ రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ పోస్ట్, హైదరాబాద్-500046'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 15, 2018
- **వెబ్‌సైట్:** https://www.uohyd.ac.in/

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- **విభాగాలు:** ఆంధ్ర భారతి (తెలుగు) - 3, కామర్స్ -2, ఎకనామిక్స్ -7, ఇంగ్లిష్ -కంపేరిటివ్ లిటరేచర్-4, హిస్టరీ-2, లా-2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్-2, మేనేజ్‌మెంట్-1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ -5, సోషియాలజీ - 4, బయోకెమిస్ట్రీ - 2, బోటనీ- 3, కెమిస్ట్రీ-2, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ యూఎస్ఐసీ - 5, మ్యాథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ -4, ఫార్మసీ - 1, ఫిజిక్స్-1, పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 5, స్టాటిస్టిక్స్-3, జువాలజీ-3, సివిల్ ఇంజనీరింగ్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-1, మెకానికల్ ఇంజనీరింగ్-1
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతోపాటు పీహెచ్‌డీ నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు, హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'ద రిజిస్ట్రార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం-515003'కు పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 26, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేది:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.skuniversity.ac.in



జయశంకర్

రుణాల పంపిణీ లో దళితులను మోసం చేస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న కుమ్మరి గోపాల్

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ఃదళిత రుణాల గందరగోళం, లాటరీ పద్దతి అర్హులైన దళితులకు అందని రుణాలపై శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్ నందు తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి(టిఎస్‌డిహెచ్‌పిఎస్) జిల్లా సమితి ఆధ్వర్యంలో కొర్లపాటి రాములు అద్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమ్మరి గోపాల్, మందా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... కేసిఆర్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు దళితుల పట్ల సవతి తల్లి ప్రేమ వలకబోస్తు దళితులను మోసం చేస్తున్నాడని, దళితులను ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన విషయం తెలిసిందే.తన మంత్రి వర్గంలో దళితుల మంత్రుల జాడే లేదు. దళితులకు ఇస్తానన్న మూడు ఎకరాల భూమి మాట ఊసులేదు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు వట్టి మాటలాయే, అదే విధంగా దళితులు అందరు రుణాలకు ఆన్‌లైన్ లో అప్లై చేసుకోండని, రుణాలు ఇస్తానని కేసిఆర్ ప్రభుత్వం కుటీల రాజకీయం చేస్తూ రుణాలకు అప్లై చేసుకున్నది వేల సంఖ్యల్లో అయితే ఇచ్చేది మాత్రం ఒకరికి ఇద్దరికి లాటరీ పద్దతి మంజూరు చేయటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దళితులను మోసం చేయకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని దళితులందరికి ఆంక్షలు లేకుండా రుణాలు మంజూరు చేయాలని లేకుంటే దళితులంత ఏకమై కేసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో దాసరి రాము, కొర్రపాటి హనుమంతు, కుమ్మరి గురుమూర్తి, నకరికంటి కృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత బిల్లును కేంద్రం విరమించుకోవాలి

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ ః కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న రోడ్డు భద్రత బిల్లును సిఐటియు, ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ యూనియన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ బిల్లు అమోదం జరిగితే ట్రాన్స్‌పోర్టు వాహనాల పర్మిటిల్ , అలాగే ఇతర వాహనాల డాక్యుమెంట్‌లు కేంద్ర ప్రభుత్వం ఆదీనంలో అమలు అయ్యే విధంగా ఉన్నాయి. ఈ నెల 3వ తేదీ నుండి వాహనాల ట్రాన్స్‌పోర్టు వాటికి (ఎఫ్‌సీ) ఫిట్‌నేస్‌కు ఆర్టీఏ కార్యాలయం మే కాకా లేబర్ ఆఫీసుకు కూడా వెళ్ళవలసి వస్తుంది. కావున ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని ఖమ్మం ఆర్టీవో శంకర్ నాయక్‌కి శనివారం సిఐటియు, ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ యూనియన్ల నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ యూనియన్ల రాష్ట్ర సభ్యులు జిల్లా ఉపేందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణు, టూటౌన్ అధ్య, కార్యదర్శులు రాము, గురుమూర్తి, బాలాజీ, ఉపేందర్, కృ్‌ష్ణ, నాగేశ్వరరావు, మహేష్, మధార్, ఖాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజల సమస్యల పరిష్కారం కోసం టీమాస్ నిరంతరం పోరాడుతుంది

గోవిందరావుపేట, జనవరి 6, మనం న్యూస్ : మండలంలోని అన్ని గ్రామాల్లో టీమాస్ కమిటీలను వేయడం జరుగుతుందని జిల్లా టీమాస్ స్టీరింగ్ కమిటి సభ్యులు పులుగుజ్జు వెంకన్న తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన టీమాస్ గ్రామ కమిటిల ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు, ఎంబిసిలు, సంచార జాతులు ఎదుర్కొంటున్న సమస్యలను పోరాటాలు చేసి పరిష్కరించుకోవాలని రాష్ట్రంలోని 299 సంఘాలు, కవులు, కళాకారులు, మేధావులు, సామాజిక ఉద్యమ కారులు ఏకమై స్వచ్ఛందంగా ఏర్పాటుచేసుకున్న టీమాస్‌ను ప్రజలందరూ ఆదరించాలని ఆయన తెలిపారు. మండలంలోని బుస్సాపూర్, లక్నవరం, సోమలగడ్డ, రంగాపూర్ గ్రామాలలో స్టీరింగు కమిటిలను వేయడం జరిగిందని అన్నారు. మండలంలో అనేక ప్రజా సమస్యలను వెలుగులోకి వస్తున్నాయని కనీసం మనిషి చనిపోతే దహన సంస్కారానికి స్మశాన వాటికలు లేవన్నారు.

అందుకోసమే గ్రామ గ్రామా న టీమాస్ స్టీరింగ్ కమిటీను వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాలుగు గ్రామాల స్టీరింగు కమిటీ అధ్యక్షుడు సభ్యులైన కన్నె బోయిన సారయ్య, సదయ్య, రజిత, మహేందర్, నాగ మణి, ఆకుల స్వరూప, శ్రీను, బిక్షపతి, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



టీమాస్ సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

వెంకటాపూర్, జనవరి 6, మనం న్యూస్ : వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాల జవహర్ సాగర్ లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఇఓ చాగర్ల అయిలయ్య హాజరై మాట్లాడుతూ వేకువ ఫౌండేషన్ వారు శనివారం రోజున కస్తూర్బా స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వారు ఈ రోజున విద్యార్థుల పట్ల చేయవల్సిన పనుల గురించి వారు వివరించారు. 10 వ తరగతి విద్యార్థులు స్పష్టమైన ప్రణాళిక ప్రకారం చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని వారికి ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో వేకువ ఫౌండేషన్ సలహా దారుడు కందాల రామయ్య, గంగరాజు, చంద్రశేఖర్, పాఠశాల ఎస్ఓ , తడక సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



మాట్లాడుతున్న టిఎస్ ఎన్ఎస్‌యుఐ ఇంచార్జ్‌లు నగేష్

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్‌యుఐ) ఆధ్వర్యంలో జనవరి 8వ తేదీ దేశ వ్యాప్తంగా 10లక్షల మంది విద్యార్థులతో ఎన్ఎస్‌యుఐ బ్లడ్ డోనర్స్ డే(రక్తదాన శిభిరం) నిర్వహించడం జరుగుతుందని ఎన్ఎస్‌యుఐ తెలంగాణ ఇంచార్జ్‌లు నగేష్ కరియప్ప అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... సామాజిక సేవే ప్రధమ లక్ష్యంగా నిరుపేద కుటుంబ ప్రజల ప్రాణాలు కాపాడుట లక్ష్యంగా, విద్యార్థి దశ నుండి సేవాభావం అలవర్చాలని ఎన్ఎస్‌యుఐ దేశంలో ప్రతి రాష్ట్రంలో జనవరి 8వ తేదీన విద్యార్థుల రక్తదానం శిబిరం తెలుసుకొని వారి వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరుగుతుందని, దీనిని ప్రతి యొక్క నిరుపేద రోగులు ఉపయోగించకోవచ్చున్నారు. కావున తెలంగాణ ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని తెలియజేశారు. అలాగే ఎన్ఎస్‌యుఐ సభ్యత్వ సేకరణ రాష్ట్రం వ్యాప్తంగా జరుగుతుందని,కావున విద్యార్థిని, విద్యార్థులు ఎన్ఎస్‌యుఐ సభ్యత్వాన్ని సేకరించి విద్యవ్యవస్థ బలపర్చుటకు విద్యార్థుల సమస్యలపై పోరాడుటకు సిద్ధం కావాలని కోరుతూ జిల్లాలో సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ను విమర్శించే అర్హత బాలసానికి లేదు



సమావేశంలో మాట్లాడుతున్న లంకా శ్రీనివాసరావు

దుమ్ముగూడెం, జనవరి 6, మనం న్యూస్: మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక పార్టీ కార్యలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నల్లపు దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి పధములోకి తీసుకు వెళ్ళిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, కాంగ్రెస్ పార్టీ పిసిసి ఉపాద్యక్షుడు,కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ విమర్శించే అర్హత ఎంఎల్‌సి బాలసానికి లేదని, భద్రాచలం ఏజెన్సీ అభివృద్ది కోసం విశేషంగా కృషి చేసిన విషయం టిఆర్ఎస్ నాయకులకు, ఎంఎల్‌సి బాలసానికి కనిపించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.వీరికి అభివృద్ధి కనిపించకపోయిన డివిజన్ ప్రజలకు అభివృద్ధి కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పాలెం వాగు ప్రాజెక్ట్, వెంకటాపురం గోదావరి నదిపై వంతెన నిర్మాణం, భద్రాచలం గోదావరి నదిపై 2వ వంతెన నిర్మాణం బలరాం నాయక్ కృషి వలనేనని టిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. డివిజన్‌లో సిసి రోడ్లు, హస్టల్ భవనాలు, అనేక వంతెనలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగాయని ఆయనన్నారు. అస్సలు టిఆర్ఎస్ పార్టీ మయాంలో ఏమి అభివృద్ధి జరిగిందో చూపించాలన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు మానుకోకపోతే పార్టీ కార్యకర్తలు, నాయకులు తగు విధంగా బుద్ధి చెప్తారని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు లంకా శ్రీనివాసరావు, మాజీ మండల అద్యక్షులు బైరెడ్డి సీతారామారావు, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు తోటమల్ల సంగీతరావు, వెంకటేశ్వరరావు, వెంకట్ రమణారెడ్డి, వెంకటేష్, జలకం, జయ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో రోడ్డు వెడల్పు ఆపాలి

- **ప్రజల్లోకి టి మాస్**

టేకులపల్లి, జనవరి6, మనంన్యూస్ః మండలంలోని టేకులపల్లి తె లంగాణ ప్రజా సంఘాల ఐక్య వేదిక (టి మాస్) ఆధ్వర్యంలో శనివారం ఇనుపమోరితండలో సమస్యలు తెలుసుకోవడం కోసం సర్వే నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా టి మాస్ ఫోరం జిల్లా కమిటి సభ్యులు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హమిలను నెర వే ర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.

జాతీయ రహదారి పేరుతో రోడ్లు వెడల్పు చేయడం కోసం సర్వే చేశారని, దీంతో ఇండ్లు నిర్మంచిన పెదలు, సాగుభూములు, ఇండ్ల స్థలాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డు వెడల్పు తగ్గించాలని, అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం చయాలని చూస్తే స హించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పేదలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి మాస్ మండల నాయకులు కడుదుల వీరన్న, కిషోర్, వెంకన్న, పుల్లయ్య, రమేష్, పాల్గొన్నారు.

ముత్యమంత పసుపు ముఖమంత చాయ

- చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న స్పీకర్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్



ముగ్గులను పరిశీలిస్తున్న స్పీకర్

భూపాలపల్లి, జనవరి 6, మనం న్యూస్ : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడ మైదానంలో ఓ దినపత్రిక ఆధ్వర్యంలో శనివారం నాడు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ మదుసూదనా చారి ముఖ్య అతిథిగా హాజరై ముత్యాల ముగ్గుల పోటీ కార్యక్రమాని ఉద్దేశించి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి పై పాశ్చత సంస్కృతి పెద్ద ఎత్తున్న దాడి చేస్తున్న ఈ రోజుల్లో ఈ లాంటి కార్యక్రమన్ని నిర్వహించడం చాలా అభినందించతగ్గ విషయం అని అన్నారు. ఈ ముగ్గుల పోటీలు కేవలం బహుమతుల కోసం కాకుండా అడుగున పడుతున్న మన భారతీయ సంస్కృతి ,సాంప్రదాయని భావి తరాలకు అందిచాలనే ఉద్దేశంతోమహిళ లంత ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగిందన్నారు. ముత్యామంత పసుపు ముకామంత సాయ అని వారి చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. భారతీయ సంస్కృతి,సాంప్రదాయలను ,ఔన్నత్యన్ని ఈ ప్రపంచానికి తెలియ జేసిన అనేక మంది కవులు, రచయితలు ఉన్నరన్నారు. ప్రపంచంలో ఏ జాతికి లేనటువంటి గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలు కలిగిన జాతి మన జాతి అని మన జాతియొక్క గొప్పతనాని కొనియాడారు.అనేక మంది దేవతలను, ప్రకృతిని,`పశువులను పూజించే గొప్ప సంస్కృతి,సాంప్రదాయం మన భారతీయుల స్వంతం అన్నారు.పాశ్చత సంస్కృతి మోజులో యువత మన సంస్కృతి సాంప్రదాయలను పాటించకుండా పెడదోవ పడుతున్నరని చదువు కునే మన పిల్లలకి మన సంస్కృతి, సాంప్ర దాయలు తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందని గుర్తు చేశారు. అమ్మ కావలంటే బ్రుణా హత్యలు ఆపాలని ఆ దిశాగా మహిళ లోకం ఆలోచన చేయాలని వారన్నారు. మంచిని చేరా దిద్దాం, మంచిని ఆస్వాతిస్తాం,మంచిగా బతుకు దాం, ఇతరులను కూడా బతకనిదాం అని అన్నా రు. అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణ, రీజనల్ కో ఆర్డినేటర్ భారతక్క,వైస్ చైర్మన్ ఎరుకల గణపతి, కౌన్సిలర్లు నారాయణ, వజ్రమని,గండ్ర హరీష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పొక్కురి చిన్న రాజయ్య,మండల అద్యక్షులు మందల రవిందర్ రెడ్డి, పట్టణ అద్యక్షులు సాంబమూర్తి,మహిళ అద్యక్షురాలు వాసాల స్వప్న,డైరెక్టర్ ఓరుకంటి లక్ష్మి,టీఆర్ఎస్ నాయుకులు రమేష్, శ్రీరాములు, ముంజాల రవిందర్ పోలవేని అశోక్,బిల్లా అశోక్ రెడ్డి, విలేకర్లు రమేష్, రవి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం మాటల గారడీ



వృద్ధుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకుంటున్న గండ్ర



కోలాటాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

టేకుమట్ల, జనవరి 6, మనం న్యూస్ : తెలంగాణా రాష్ట్రం ఎర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేక కల్లబోల్లి మాటలతో కాలం గడు పుతున్నారన్నారు మాజీ చిప్ విప్ గండ్ర రమణారెడ్డి. శనివారం రోజున మండలంలోని రామకిష్టాపూర్(వి) గ్రామంలో మన ఊరికి మన రమణన్న కార్యక్రమం నిర్వహంచారు. ఈ సంద ర్భంగా గ్రామ ప్రజలు కోలాటాలతో స్వాగతం పలి కారు. గ్రామంలో గండ్ర కాంగ్రెస్ పార్టీ జెండా ఆవి ష్కరించి, తదనంతరం మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు అలాంటి రైతును పట్టించుకున్న పాపాన పోలేదు ముఖ్యమంత్రి కెసిఆర్,పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర మనో వేదనలో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పంట పండిస్తే దిగుబడిలేక గులాబి రంగు పురుగు , వరికి సుడిదోమ, మిర్చి పంటకు వైరస్ ఆశించి తీవ్ర నష్టం కలుగజేసి ఆశించినటువంటి స్థాయిలో దిగు మతులు రాలేదు.తక్షణమే పంటలకు గిట్టుబాట ధర కల్పించి తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కాంగ్రెస్ సోల్లు ఇందిరమ్మ ఇల్లు పేరుమీద చిన్న ఇల్లు కట్టించింద్రు నాకు ఓటు వేసి గెలిపించండి డబుల్‌బెడ్‌రూం ఇల్లు కట్టిస్తానన్నవ్. కాని అర్హులైన వారికి ఇండ్లు రాకుండా ఉన్న వారికే ఇండ్లు మరియు కార్య కర్తలకు ఇండ్లు వస్తున్నానయని , నిజమైన పేద వారికి ఈ రోజున ఇండ్లు రాలేదు. కాంగ్రెస్ ప్రభు త్వంలో అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, పెన్షన్ సమ యానికి రాక వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని, ఇది సరియైన పద్ధతి కాదని,పాలన పరమైన అనుభవం లేకపోవచ్చు, ఇప్పటికైనా ప్రజల యొక్క కష్టాలను తెలుసుకుని స్పందించా లని, జనరంజక మెన పాలన చేయాలని, మాటలతో కాలయాపన చేయవద్దని అన్నారు. మాప్రభుత్వం ముస్లిం సోదరులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించామని, 12 శాతం ఇస్తామని హమి ఇచ్చి అమలు చేయడం లేదు.తెలంగాణా రాష్ట్రానికి కాపాలా కుక్కలా ఉంటానని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మాటల గారడి చేస్తున్నారు ఈ ముఖ్యమంత్రి . మ్యానిఫెస్టో ఇచ్చిన ఎ ఒక్క హమిని నేరవేర్చకుండా పాలన సాగిస్తున్నావ్ , వచ్చే 2019 ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చేపుతారని అన్నారు. ఈ సందర్భంగా 20 మందిని పలు పార్టీల నుండి గండ్ర కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి బందెల స్నేహలత నరేష్, వైస్ ఎమ్‌పిపి సట్ల కోంరయ్య, మండల అద్యక్షులు రెడ్డి మల్లారెడ్డి , ఉపాద్యక్షులు వైనాల రవిందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల మొగిళి, బిసి సెల్ జిల్లా అద్యక్షులు సట్ల రవి, బిసిసెల్ మండల అద్యక్షులు గువ్వాడి లక్ష్మణ్, యూత్ అద్యక్షులు అక్రం, మండల నాయకులు అప్జల్, రామస్వామి, రవిందర్, అన్వర్, మ్యాకల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ములుగును వెంటనే జిల్లాగా ప్రకటించాలి

ములుగు, జనవరి 6, మనం న్యూస్ : ములుగును వెంటనే జిల్లాగా ప్రకటించాలని ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముంజాల బిక్షపతి అన్నారు. అనంతరం మాడల్ స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థులు ములుగు జిల్లా ఆవశ్యకతపై సెమినార్ శనివారం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపి సీతరాం నాయక్ ములుగును సమ్మక్క సారక్క జిల్లా చేయాల్సిన కేసీఆర్ కు వినతి ప త్రం ఇచ్చారా అన్నారు. జిల్లా ఉద్యమ సమయంలో ఎప్పుడైన ములుగు జిల్లా విషయం చేశారా, సమ్మక్క సారలమ్మ వన దేవతల అయిన కపట ప్రేమను చూపిస్తు సీతరాం నాయక్ ములుగు జిల్లా కాకుండా అడ్డుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, విజయ్, రమేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్

మృతుల కుటుంబాలకు గండ్ర పరామర్శ



టేకుమట్ల పరామర్శిస్తున్న గండ్ర

టేకుమట్ల, జనవరి 6, మనం న్యూస్ : మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో కసిడి రాధమ్మ, తోడెటి లక్ష్మి, టేకుమట్లలో గోపిశెట్టి కనుకమ్మ ఇటివలే మృతి చెందగా వారి కుటుంబాలను మాజీ చిప్‌విప్ గండ్ర రమణారెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు రెడ్డి మల్లారెడ్డి, బిసి సెల్ జిల్లా అద్యక్షులు సట్ల రవి, బోల్లు సరోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిళి,రఘోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలి



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇస్తున్న దృశ్యం

మహదేవ్‌పూర్, జనవరి 6, మనం న్యూస్ : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని మహ దేవ్‌పూర్ మండల పశువైద్యాధికారి డా.రాజబాబు గౌడ్ తెలిపా రు. శనివారం మహదేవ్‌పూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, బొమ్మాపూర్, ఎల్‌కేశ్వరం, బెగ్లూర్ గ్రామాలలోని పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లా డుతూ రైతులు గాలికుంటూ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి హసీనాభానొ,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పుశువైధ్యులు టి.మల్లేష్, జెవివొ సరళ, ఎల్‌ఎస్ఎ స్వప్న, పశుమిత్రలు రమేష్, రాజబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ఃస్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యా లయంలో శనివారం ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో టౌన్ ప్రధాన కార్య దర్శి, ఉపాధ్యక్ష పదవుల నియామకం జరిగింది. టౌన్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులుగా సంపటం నర్సింహరావు, ప్రధాన కార్యదర్శిగా సోమ గాని యల్లారావుగౌడ్‌ల ను , టౌన్ ఓబీసీ సెల్ చైర్మన్ గా నరాల నరే ష్‌మోహన్‌ను నియమించారు. ఈ నియామక పత్రాలను డీసీసీ అధ్య క్షులు అయితం సత్యం చే తుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో బాబుతాజుద్దీన్, ఇసాక్, వేముల శ్రీను, వడ్డెబోయిన నర్సింహా రావు, కొత్త సీతరాములు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉద్యోగుల సభను విజయవంతం చేయండి

ములుగు రూరల్, జనవరి 6, మనం న్యూస్ : తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం దశాబ్ది సభను విజయ వంతం చేయాలని సిపిఇఎస్ జయశంకర్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు దబ్బకట్ల మనోజ్ కుమార్, దాసరి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు హైదరాబాద్‌లో జరుగనున్న ఈ సభకు ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో వచ్చి కార్మికుల సమస్యల కోసం నిత్యం పోరాడుతున్న సిపిఎస్ సంఘం ఆవిర్భవించి 10 సంవత్సరాలు గడిచిన సంద ర్భంగా కార్మికుల సమస్యల వివరణకై వారు దిన దినం ఎదు ర్కొంటున్న సమస్యలపై పరిష్కరించుకొనుటకు తెలంగాణ రాష్ట్ర వెజ్ బోర్డు చైర్మన్ కామా వెంకట్ రెడ్డి ఆధ్యక్షతన జరిగే ఈ స భను విజయవంతం చేయాలని తెలిపారు.

రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణం

చిన్నగూడూరు, జనవరి 6, మనం న్యూస్: రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణమని మహ బూబాబాద్ జిల్లా చైర్మన్ డా.డోలిసత్య నారాయణ ఆరోపించారు. శనివారం జేఏసి చేపట్టిన రైతు అధ్యాయాన యాత్ర చిన్నగూడూరు మండల కేంద్రానికి చేరిన సందర్భంలో డోలి సత్యనారాయణ మాట్లాడుతు ప్రకృతి వైపరి త్యాలను చట్టుకొని పండించిన వంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలేకపోవడం, పెట్టుబడి, ఖర్చులు అమాంతం పేరిగిపోవడం,రణమాఫి ఒకేసారి చేయ్యకపోవడం, సకాలంలో రైతులకు కొత్త రుణాలు అందకపోవడం, ప్రైవేటుగా అప్పు లు తెచ్చి పెట్టుబడి పెట్టి అరకోర పంపిస్తే వడ్డీలు కట్టే దుస్థితిలో రైతులు ఆదుకునే ప్రభుత్వం రైతు


మాట్లాడుతున్న జేఏసి నాయకులు

లను పట్టించుకోపోవడంతో దేశంలో రైతుల ఆత్మ హత్యల్లో 2 స్థానంలో ఉన్నదన్నారు. ఈ చిన్న గూడూరు మండలంలో ఉన్న 5 గ్రామాలు ఆకేరు నది ఒడ్డుకే ఉన్నా పక్క ఏరున్నా తన ఉగ్గంపల్లికి, చిన్నగూడూరికి లిఫ్టు ఏర్పాటు చేయలేదన్నారు. నియోజక వర్గానికి 1లక్ష ఏకరాలకు నీల్లు ఇస్తది అని చెప్పిన ప్రభుత్వం ఒక ఎకరాకు కూడ నిల్వలేదన్నారు.రైతుని రాజుని చేస్తామని చెప్పి వారి ఉసురు తీస్తామన్నారు. రైతుల మేలు కొరకు జేఏసి జిల్లా వ్యాప్తంగా రైతు అధ్యాయాన యాత్ర లు చేసి రైతులకు మేలు జరిగేలా ఒత్తిడి తెస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసి కో ఆర్డినేటర్ పిల్లి సుధాకర్, మండల జేఏసి కన్వినర్ గాడిపెల్లి అనిల్, కోకన్వినర్ పసునాది విజయ్, టిమాస్ కన్వినర్ మాచర్ల దేవేందర్, యాకన్న, రమేష్, విద్యార్థి నాయకులు, చందులాల్, జక్కించంద్రయ్య ఆధాం తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలి


తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెద్దవంగర, మనం న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ముద్ధం ప్రభాకర్‌కు పలుడిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ మందకృష్ణను అరెస్ట్ చేయ డం అప్రజాస్వామిక మన్నారు. పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న మందకృష్ణను వెంటనే విడుదల చేయకపోతే ఆందోళన ఉధ్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకన్న, భిక్షపతి, వీరసోములు, రాజు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు నిలయంగా మారిన డీటీఓ కార్యాలయం

మహబూబాబాద్, మనం న్యూస్ : పట్టణంలోని జిల్లా ట్రాన్‌ఫోర్టు అధికారి కార్యాలయం అక్రమాలకు నిలయంగా మారిందని తెలంగాణ విద్యార్థి సంఘం (టివిఎస్,డిఎస్‌యూ)జిల్లా అధ్యక్షుడు చిత్తారి సోమన్న, డోమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మంద శశి కుమార్‌లు ఆరోపించారు .శనివారం పట్టణంలోని ఎక్సెలెంట్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ డిటిఓ కార్యాలయంలో దళారులను పెట్టుకొని లైసెన్సులు,బండ్ల రిజిస్టర్ల పేరా ప్రజల నుంచి అక్రమంగా దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. మధ్య దళారులు లేకుండా మీ సేవాలో లైసెన్సుల కోసం దర ఖాస్తులు చేసుకున్నప్పటికి సంతకాల పేరిట, టెస్టుల పేరిట అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారలు చోరువ తీసుకొని అక్రమా వసూళ్ళకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు నిలయంగా మారిన డిటిఓ కార్యలయంపై నిఘా పెంచాలని వారు కోరారు. ఈ సమావేశంలో రామాకృష్ణ, రవి, శేఖర్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎదుళ్ళపల్లిలో గొర్రెల పంపిణీ


గొర్రెలను పంపణి చేస్తున్న దృశ్యం

కొత్తగూడ, మనం న్యూస్ : మండలంలోని ఎదుళ్ళపల్లిలో ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలను 25 మంది లబ్ధిదారులకు మండల యాదవ సంఘం అధ్యక్షుడు గూడెల్లి మల్లయ్య ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గజ్జి యాదగిరి, జంపయ్య, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్ల మండల సీపీఎం కార్యదర్శిగా యం. గిరిప్రసాద్

గార్ల, జనవరి 6, మనం న్యూస్ : గార్ల మండల సిపిఎం నూతన కార్యదర్శిగా మేదరమెట్ల గిరిప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ శనివారం ఒ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని బుద్దారం రగామానికి చెందిన గిరిప్రసాద్ విద్యార్థి దశ నుండే ఎస్ఎఫ్ఐ ద్వారా ఉద్యమంలో చురుగ్గా పాల్గొనేవారు. ఇల్లందు డివిజన్ సిపియం కమిటీ సభ్యులుగా, మండల సిఐటియు కార్యదర్శిగా, డివిజన్ అధ్యక్షుడిగా, బుద్దారం గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేశారు.ఈ సందర్భంగా గిరిప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ సిద్దాంతాలను. పార్టీ నిర్వహించే ఉద్యమాలను ప్రజల్లోకి తీసుక వెళ్ళి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తనపై పెట్టిన నమ్మకం ఉంచి కార్యదర్శిగా ఎంపిక చేసిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

క్రికెట్‌లో లీగ్‌లో మిశ్రమ ఫలితాలు సాధించిన మానుకోట జట్టు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మనం న్యూస్ : హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో తెలంగాణ అంతా క్రికెట్ పేరా స్వర్గీయా వెంకటసాయి స్మారక తెలంగాణ లీగ్ టీ-20 రాష్ట్ర స్థాయిలో భాగంగా కొత్తగూడెం, భద్రాది జిల్లాలో జరిగిన టోర్నమెంట్‌లో మానుకోట జట్టు మిశ్రమ ఫలితాలు సాధించిందని, వరంగల్ జిల్లా క్రీకెట్ అసోషియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా కొన సాగుతున్న పోటీల్లో మహబూబాబాద్ జిల్లా జట్టు కెప్టెన్ వినయ్, వైస్ కెప్టెన్ గణేష్‌లు సారధ్యంలో జనవరి 5న సూర్యపేట జట్టుతో తల పడి 10 వికెట్ల తెడాతో ఏక పక్ష ఘన విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను అజయ్ అభినందించారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నెల్లికుదురు, జనవరి 6, మనం న్యూస్ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆపార్టీ గిరిజన విభాగం జిల్లా అధ్యక్షులు బానోత్ ప్రసాద్ నాయక్ అన్నారు. స్థానిక విశ్రాంతిభవనంలో శనివారం ఆపార్టీ మండలశాఖ అధ్యక్షులు బైరు ఆశోక్‌గౌడ్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం జరిగింది. దీనికి హాజరై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విదానాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. గిరిజనులకు, అదివాసీలకు రిజర్వేషన్లపై పోరు జరుగుతుంటే ప్రభుత్వం పట్టనట్లుగా చూస్తుందని విమర్శించారు. 23 లక్షల గిరిజనులకు రిజర్వేషన్ రాజ్యంగా బద్దంగా సంక్రమించిన హక్కు అని, కేవలం మూడున్నర లక్షల మంది ఉన్న ఆదివాసీలు ఈ హక్కు హరించాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. మానుకోట జిల్లాలో గిరిజన జిల్లాగా పేరుగాంచినదని ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్‌కు పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నెలికుదురు ఎంపిటిసి గుగులోతు నరేష్, పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు హెచ్చు.వెంకటేశ్వర్లు, నాయకులు నరేందర్,ఆదిరెడ్డి,డా. పోలోజు లక్ష్మణాచారి, మొనేందర్, సుందర్, ఆవుల బిక్షం, రాజు, లింగ్యానాయక్ ,సత్యనారాయణ, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గిరిజన విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శిగా వెంకన్ననాయక్

కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం జిల్లా సంయుక్త కార్యాదర్శిగా మదన్‌తుర్తి గ్రామ శివారు పిన్యాతండకు చెందిన యువ నాయకులు గుగులోతు వెంకన్ననాయక్‌ను స్థానిక విశ్రాంతిభవనంలో శనివారం జరిగిన సమావేశంలోఆ విభాగం జిల్లా అధ్యక్షులు బానోత్ ప్రసాద్‌నాయక్ ప్రకటించారు. ఈ మేరకు నియామక పత్రాలను ఆ పార్టీ మండల అధ్యక్షులు బైరు ఆశోక్‌గౌడ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు హెచ్చు.వెంకటేశ్వరు, ఎస్టీసెల్ మండలాధ్యక్షులు సత్య నారాయణ తదితరులతో కలిసిఅందజేశారు.

మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత భోజనం అందించాలి

మహబూబాబాద్ ఎడ్యూకేషన్, మనం న్యూస్ : మహ బూబాబాద్ మండలంలోని శనిగపురం గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యత గల భోజనం అందించాలని సేవాలాల్ సేనా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరెందర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందించే భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనం నాణ్యత లేక పోవడం వలన విద్యార్థులు ఇంటి వద్దే భోజనం చేస్తున్నారని, అధికారులు స్పందించి నాణ్యతతో కూడిన తాజా భోజనంను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్, సాగర్, మునేష్, శ్రీమన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవరణాన్ని పార్కుగా తీర్చిదిద్దాలి

మహబూబాబాద్, నెహ్రూసెంటర్ మనం న్యూస్ : పట్టణంలోని కోర్టు సమీపంలో ఉన్న అంబెద్కర్ విగ్రహ అవరణాన్ని పార్కుగా తీర్చి దిద్దాలని బహుజన్ సమాజ్ వాది పార్టీ (బిఎస్పీ) నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్ శనివారం ఒక ప్రకటనద్వారా డిమాండ్ చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యంగా నిర్మాత, మానవ హక్కుల ప్రధాత విగ్రహం పట్టణం నడి సెంటర్‌లో ఉన్నప్పటికి విగ్రహం వెనుక మురుగు కాలువ ప్రవహించడం, విగ్రహం చుట్టు ప్రహరీ ఉన్నప్పటికి వీధి కుక్కలు, పందులు వచ్చి ఆ ప్రాంతాన్ని అ పరిశుభ్రం చేస్తున్నాయని ఆయన అన్నారు. కోర్టుకు హాజరైన వారు తినుబండారలు తిని వ్యర్థాలను అంబేద్కర్ అవారణంలోనే పడేస్తున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులు అంబెద్కర్ పొందు పరిచిన రిజర్వేషన్ల ద్వారా పదవులు పొందు తున్నారు కాని ఎవరు అంబెద్కర్‌ను పట్టించుకోవడం లేదని ఆయన ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు చిత్త శుద్ధి ఉంటే వెంటనే స్పందించి అంబెద్కర్ విగ్రహం చుట్టు పార్కుగా తీర్చి దిద్దాలని ఆయన కోరారు.

ఐక్యంగా ఉద్యమిస్తే రాజ్యాధికారం మనదే

టి-మాస్ జిల్లా కో-కన్వీనర్ ఆకుల రాజు

నెల్లికుదురు, జనవరి 6, మనం న్యూస్ : ఐక్యంగా ఉద్యమిస్తే బహుజనులదే రాజ్యాధికారమని టి మాస్ జిల్లా కో కన్వీనర్ ఆకుల రాజు ధీమావ్యక్తం చేశారు.శనివారం మండలంలోని రావిరాలలో టి మాస్ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర అభివృద్ధి టిమాస్ ద్వారానే సాద్యమన్నారు. బహుజనులు రాష్ట్రంలో 93శాతం ఉన్నారని ఇందుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు బహుజనులందరికి ఇండ్లు 3ఎకరాల భూమి, గోర్ల కాపరులకు 10 ఎకరాల భూమి కేటాయించాలన్నారు.ఊరురా స్మశాన వాటికలు నిర్మాంచాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబుగౌడ్, పి.గణేష్,వెంకటనారాయణతదితరులు పాల్గొన్నారు.

టి మాస్ రావిరాల కన్వీనర్‌గా లక్ష్మీనర్సు

టిమాస్ రావిరాల గ్రామ కమిటీని శనివారం జిల్లా కో-కన్వీనర్ ఆకుల రాజు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ కన్వీనర్‌గా కడారి లక్ష్మీనర్సు,అధ్యక్షులు కత్తుల ఆశోక్, కార్యదర్శిగా అరె ఐలయ్యతో పాటు మరో9 మందిని కార్యావర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

డోర్నకల్ నుంచి మేడారంకు బస్సు సౌకర్యం కల్పించాలి

డోర్నకల్, మనం న్యూస్ : మేడారం జాతర సందర్భంగా డోర్నకల్ నుండి మేడారంకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. అధిక సంఖ్యలో భక్తులు మండలం నుండి తరలివెళ్తారని, అందుకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. మేడారం పండుగను జాతీయ పండుగగా గుర్తించాలని మండల ప్రజలు కోరుతున్నారు. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారని పలువురు తెలుపుతున్నారు.

మహబూబాబాద్

మాకుల పాలక మండల ప్రమాణస్వీకారం



ప్రమాణాస్వీకరంలో మట్లాడుతూన్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, జనవరి 6, మనం న్యూస్ : మాకుల శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలన మండల సభ్యులు శనివారం దేవస్థాన ప్రాంగణంలో ప్రమాణస్వీకరం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొన్ని నూతన సభ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలక మండలి సభ్యలు దేవస్థాన పవిత్రను కాపాడలని, దేవస్దానంలో నిర్మించతల పెట్టిన మార్మతల్లి గుడి నిర్మాణంలో జాప్యం జరుగుతుందని నూతన పాలక వర్గం దానిపై దృష్టి సారించి గుడి నిర్మాణంను వేగవంతం చేయటానికి చోరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మరిపెడ గ్రామం నుంచి దేవస్ధానం వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టుతామని, రోడ్డుకు ఇరువైపుల వీధీలైట్‌లు, దేవస్ధానం అవరణంలో టాయిలేట్స్‌ల నిర్మాణంను చేపట్టుతామన్నారు. దీని కోసం సిడిఎఫ్ నుంచి రూ.5లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రమాణ స్వీకరం చేసిన వారిలో ముద్దిరెడ్డి జయమ్మ, బోనగిరి సురేష్, బయ్యా బిక్షం, పానుగోతు వెంకన్న, ఎడెల్లి ఉప్పలయ్యలు ప్రమాణాస్వీకరం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్రనాయకులు రామసహాయం రంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, జిల్లా రైస్‌మిల్లరు అసోసియోషన్ అధ్యక్షులు డిఎస్ రవిచంద్ర, ఎంపిపి రాణిశ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు రామసహాయం సత్యానారయణరెడ్డి, సర్పంచ్ రాంలాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దిరెడ్డి బుచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ రంగారెడ్డి, మహేందర్‌రెడ్డి, గుగులోతు వెంకన్న, వస్రాం తదితరులు

ప్రభుత్వంపై రైతుల పోరు అనివార్యం

–జేపీసీ జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ

కురవి, జనవరి 6, మనం న్యూస్ : రాష్ట్రంలో రైతులకు భద్రత కరువైందని,రైతులకు నకీలి విత్తనాలతో మోస పోయి పెట్టిన పెట్టుబడి రాక పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకా రైతులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని, రైతుల హామీలు నెరవేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై రైతుల పోరు అనివార్యమని జేపీసీ జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం పిలుపు మేరకు జిల్లాలో జేఏసీ ఆద్వర్యంలో శనివారం మండలంలోని నేరడ గ్రామంలో ఆధ్యయన యాత్రను ప్రారంభించి రైతులనుండి వ్యవసాయా విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు రాష్ట్రంలో 3300 మంది ఆత్మహత్య లకు పాల్పడ్డారని, అంతే కాకుండా కేసీఆర్ నియోజకవర్గంలోనే అత్యధికంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన అన్నారు. రైతులకు సలహాలు ఇచ్చే అధికారులు పట్టించుకోవడం లేదని నకీలి విత్తనాలు యాథేచ్ఛగా విక్రయాలు కొన సాగుతున్నప్పటికి అధికారులచర్యలు కరువు అయ్యాయని ఆయన మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కో ఆర్డీనేటర్ పిల్లి సుధాకర్, నాయకులు అరుద్ర పరమాత్మచారి, మాలోత్ వెంకన్న, ఇరుగు మనోజ్, నీరుడు సామ్యేల్, రవి తదితరులు పాల్గొన్నారు.

టిఎస్ ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

కొత్తగూడ, మనం న్యూస్ : టిఎస్ ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మిడతపల్లి రవి, ప్రదానకార్యదర్శిగా తాళ్ళపల్లి రవి, ఉపాధ్యక్షుడిగా ఐత భాస్కర్, కోశాధికారిగా ముస్కుల సుధాకర్, అధికార ప్రతినిధిగా దూడల శ్రీనులను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు పి సంజీవ తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

కురవి, మనం న్యూస్ : తెలంగాణలో 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కేంద్ర మాజీ మంత్రి పొరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో గెలిచి పదవులను అనుభవించి, మంత్రి పదవులను చేపట్టి, ఎమ్మెల్యేగా గెలిచి టీఆర్ఎస్‌లో చేరిన రెడ్యానాయక్‌ను నియోజకవర్గ ప్రజలు ఓడిస్తారని తెలిపారు. కార్యకర్తలు పార్టీకి అండగా ఉన్నారని తెలిపారు. 2019లో ఆయనకు ప్రజలే బుద్ధి చెబుతారని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ హాయంలో 100 రోజుల పని, రోడ్లు, ఏకలవ్య పాఠశాలలు కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చినవేనని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిందని శూన్యమని అన్నారు. కాంగ్రెస్‌లో గెలిచి తన స్వలాభం కోసం టీఆర్ఎస్‌లో చేరారని ఆయన విమర్శించారు. తెలంగాణ తెచ్చింది ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని సోనియాగాంధీ తెలంగాణ ప్రజల మనోభాలను గౌరవించి తెలంగాణను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పార్టీలోకి ఎవరు వచ్చిన తీసుకుంటామని కానీ



సమావేశంలో మాట్లాడుతున్న బలరాంనాయక్

డోర్నకల్ నియోజవర్గ కాంగ్రెస్ టిక్కెట్ రాంచంద్రు నాయక్‌కేనని స్పష్టం చేశారు.డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జ్ జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ ఉద్యమాల పేరుతో విద్యార్థులను రెచ్చగొట్టి 1200 మంది విద్యార్థులను బలిగొన్నారని, తెలంగాణ వచ్చిన తరువాత గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి ఇవ్వకుండా ఆదివాసీలకు, గిరిజనులకు తగువు బెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గొల్లకుర్మలకు నార్సింగ్‌లో 5 కోట్లతో భవనం కట్టిస్తానని శంకుస్థాపన చేసి ఇప్పటికి పనులను మొదలు పెట్టలేదని ఎద్దేవాచేశారు. ప్రతి పనికి శంకుస్థాపన చేసుకుంటూ పోతున్నారే తప్ప పనులను చేయటం లేదని అన్నారు. రెండు పడకల ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, దళితులకు,గిరిజనులకు 3 ఎకరాల భూమి లాంటి హామీలను ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. రైతులకు ఎకరాకు 4 వేలు ఇస్తామని రైతులను మభ్యపెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. కురవి గ్రామ మున్సిపాలిటీగా ప్రకటించాల్సి ఉందని, ఇక్కడ తెలంగాణలోనే అతిపెద్ద దేవాలయం, సంతా ఉందని అభివృద్ధి చేయటంలో విఫలమయ్యారని అన్నారు. ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని, రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీనే నని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రాధాభాయి, మండల అధ్యక్షులు డివై గిరి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ కొప్పుల వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు బండి శ్రీను, శ్యామల శ్రీను, అవిరే మోహన్‌రావు, శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, గంద్రాతి సత్యం, కామెండ్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా జాంగీర్ పాషా



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నగూడూరు, జనవరి 6, మనం న్యూస్ : స్థానిక మండల కేంద్రంలో కాంగ్రెస్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గున్నా ఆపార్టి డోర్నకల్ ఇంచార్జి ఆ డా.రాంచందర్ నాయక్ చిన్న గూడూర్ మండల మైనార్టి సెల్ అద్యక్షునిగా జాంగీర్ పాషాను ఎన్నుకున్నట్లు తెలిపారు. శనివారం స్థానిక బోడ్రాయి సెంటర్‌లోని రావుల రాంరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గున్నా డా. రాంచందర్ నాయక్ మాట్లాడుతూ టికెఎస్ ప్రభుత్వం మైనార్టిలకు చేసింది ఏమిలేదు మాటలగారడీలతో కాలంగడుపుతున్నారని అన్నారు. మైనార్టిలకు లోనులు, 12%శాతం రిజర్వేషన్ చెప్పి ఇప్పటివరకు అచరణలో ఏ ఒక్కరికి లోన్ కాని ఎలాంటి సహకరంగాని చేయలేదు. రెండు పడకల ఇండ్లు చిన్నగూడూరు మండలంలో ఇంత వరకు ఒక్క ఊరిని కూడా ఎంపిక చేయ్యలేదు. ముఖ్యమంత్రి చిన్నగూడూరు మండలకి 50 లక్షల నిధులు మంజురు చేశాడని పత్రిక ప్రకటనలకే పరిమితమైనాయన్నారు. ఒక్క అభివృద్ధి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఈ మండలంలో మొదలు పెట్టలేదన్నారు. నిధులు వచ్చినట్ల రానట్ట వస్తే ఇంతవరకు ఎందుకు మొదలు పెట్టడం లేదన్నారు. ఈ మండల కేంద్రం గత 30సం.లుగా పక్కఊరిలో ఉండుకుంటు ఈ ఊరిని అభివృద్ధికి దూరంగా ఉంచడంలో ఆయన వివక్షతకు నిదర్శన మన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల రాంరెడ్డి,ప్రధాన కార్య దర్శి సుధగాని నాగేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్,మండల ఎస్‌టి సెల్ అధ్యక్షులు గుగులోత్ సుధాకర్, జయ్యారం అధ్యక్షులు మురళీ గౌడ్, పాపిరెడ్డి, శ్రీను, రవి, వినోద్, అనంతుల ప్రసాధ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి

కొత్తగూడ, మనం న్యూస్ : ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణను చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిడత పల్లి యాకయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ బిజెపి, టిఅర్ఎస్ పార్టీలు కుట్రలు మాని బిల్లు ను ప్రవేశ పెట్టి అఖిల పక్షాన్ని డిల్లికి పంపాలని అన్నారు. మందకృష్ణను వెంటనే విడుదల చేయాలని లేనిచో అందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న, మైస సమ్మయ్య, బాల్య శంకర్, తీగల ప్రేమ్‌సాగర్, గుడెల్లి రవి తదితరులు పాల్గోన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

–డిప్యూటీ సీఎం కడియంకు వినతిపత్రం అందజేత

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మనం న్యూస్ : జిల్లాలో గిరిజన తండాల్లో సమస్యలు పేరుకపోయాయని,గిరిజనుల సమపస్యలు పరిష్కరించాలని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు ధరావత్ వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు.జిల్లాలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి హజరు కాగా సేవాలాల్ సేనా నాయకులు ఆయన ను కలిసి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానుకోట జిల్లాలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారని, సీఎం కేసీఆరే స్వయంగా గిరిజన యూనివర్సీటిని ఏర్పాటు చేస్తానని ప్రాస్తవించారని, తక్షణమే యూనివ ర్సిటిని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. జనాభ ప్రతిపాదికన గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, బయ్యారంలో వెంటనే ఉక్కు పరిశ్రమను నెలకొల్పాలని, తండాలను గ్రామా పంచాయితిలుగా గుర్తించాలని ఆయన కోరారు. అంతే కాకుండా గిరిజనులపై దాడులకు పాల్పడుతున్న వారిపై పీడి యాక్టు కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధరవాత్ మొతిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షుడు సుభాష్ నాయక్, రెడ్యానాయక్, గణేష్, దేవ్‌సింగ్ నాయక్, భిక్షం, హత్తిరాం నాయక్, దామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు రమేష్ కుటుంబానికి అండగా ఉంటాం

కొత్తగూడ, మనం న్యూస్ : ఇటీవల అనారోగ్యంలో మృతి చెందిన జర్నలిస్ట్ హరిదాస్యం రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని టిడబ్లూజెయూ(హెచ్ 143)జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో గల రమేష్ కుటుంబా న్ని వారు పరమార్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందే లబ్దిని అందే వరకు కృషి చేస్తామన్నారు. జిల్లా యూనియన్ తరపున రూ 15000లు అర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దినేని గుట్టయ్య, ఉపాధ్యక్షుడు ఎస్‌కె యాకుబ్,నాయకులు అర్రం రమేష్ చందర్, రాజ్‌కుమార్, స్థానిక విలేకరులు శ్రీరాం వెంకటేశ్వర్లు, మంచికట్లరాము, మైదం శ్రీనివాస్, ఎండి గౌస్, యాదగిరి కిరణ్‌లు పాల్గొన్నారు.



రమేష్ భార్యకు అర్థిక సహాయం అందిస్తున్న యూనియన్ నాయకులు

నవశకానికి నాంది ‘మనం’

ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు



హన్మకొండ టౌన్, జనవరి 6, మనంన్యూస్ః రాష్ట్రంలో ఎన్నో పత్రికలు ఉన్నప్పటికీ ‘మనం’ దినపత్రిక పత్రికా రంగంలో నూతనశకానికి నాంది పలికిందని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పేర్కొన్నారు. శనివారం ‘మనం’ దినపత్రిక 2018 క్యాలెండర్‌ను ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరించేలా పనిచేస్తున్న ‘మనం’ తెలుగు దినపత్రిక అని కొనియాడారు. పత్రిక వెలువడిన ఆనతికాలంలోనే ప్రజాభిమానాన్ని, పాఠకుల అభిమానాన్ని చూరగొందని తెలిపారు. ప్రజాసమస్యలను ఎత్తిచూపుతూ ముక్కుసూటిగా వ్యవహరిస్తూ అవినీతి అంతమే లక్ష్యంగా ‘మనం’ దినపత్రిక పని చేయాలని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ‘మనం’ దినపత్రిక వరంగల్ చీఫ్ బ్యూరో మిట్టపల్లి రజనీకాంత్, ఏసిఎం మట్టెవాడ సురేందర్, వరంగల్ అర్బన్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దామెర రాజేందర్, హన్మకొండ ఆర్‌సి అంకేశ్వరపు కొమ్మాలు, వరంగల్ ఆర్‌సి జన్ను మణి, భీమారం రిపోర్టర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు ఒకవైపు లోపాలు మరోవైపు

- సమయం తక్కువ సమస్యలెక్కువ
- నత్తనడకన కొనసాగుతున్న పనులు
- అధికసంఖ్యలో విచ్చేస్తున్న భక్తులు
- ఇంకా ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

వర్ధన్నపేట, జనవరి 6, మనంన్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో నిర్మితమైన కాకతీయుల కట్టడాల్లో ఒకటైన ఐనావోల్ మల్లిఖార్జునస్వామి దేవాస్థానంలో ప్రతీసంవత్సరం జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది.తదుపరి ఏర్పాట్లలో సంబందిత అధికారులు నిమగ్నమై విధులు నిర్వహిస్తారు.అయినప్పటికీ చాలీ..చాలని వసతులతో జాతరకు హజరైన భక్తులు ఇబ్బందులు ఎదుర్కోంటూ స్వామివారి దర్శనం చేసుకుంటే చాలూ...అనుకుంటూ వచ్చినందుకు,కోర్కెలు తీరాలన్న నేపంతో మల్లన్నకు వేలు,లక్షల్లో కానుకలు సమర్పించుకుని తిరిగివెలతారు ఇదే ఆనవాయితీగా జరుగుతున్న జాతర తీరు.

జాతర ఏర్పాట్లు... లోపాలు మరోవైపు...



ఆలయం చుట్టు సీసీరోడ్ల నిర్మాణం, కాకతీయ కళాతోరణం, మరుగుదొడ్ల నిర్మాణం ఏర్పాట్లు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిపికట్టుగా ముమ్మరంగా



నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తరలివస్తున్న భక్తులు వారికి అన్ని రకాల వసతులు కరువు.పూర్తికాని మరుగుదొడ్లు, ఆరుబైటే స్నానాలు.. త్రాగునీటి కొరత,త్రాగునీటి కుళాయి ప్రక్కనే పందుల స్వైర్యవిహారం.

సమయం తక్కువ... సమస్యలెక్కువ...

ఐనావోల్ మండలంలో అంగరంగ వైభవంగా జరుపుకునే మల్లన్న జాతర పట్టుమని వారం సమయం లేదు.మల్లన్నపై నమ్మకంతో తరలివస్తున్న భక్తులకు జాతరలో దురౌతున్న సమస్యలు..ఎక్కడి ఏర్పాట్లు అక్కడే అన్నచందగా నిలిచిపోయాయి.ఇప్పటికీ అధికారులు,ఆలయ సిబ్బంది ఏర్పాట్లపై కసరత్తు కొనసాగిస్తునే వున్నారు.కానీ సౌకర్యాలు సమకూర్చడంలో విఫలమౌతున్నట్లు స్ధానికుల ఆరోపణలు వెళ్ళడవుతున్నాయి.స్వామివారి జాతకు అధికసఖ్యలో నమ్మికతో తరలిరానున్న భక్తులకు అందుభాటులో నిత్యవసరాల ఏర్పాటలపై ముందుగానే చర్యలు తీసుకు కసరత్తుకొనసాగించాలని పలువురు అబిప్రాయ పడుతున్నారు.

చలివాగు చెక్‌డ్యాంను పరిశీలించిన కౌన్సిలర్లు

పరకాల టౌన్, జనవరి 06, మనంన్యూస్ : పట్టణంలో రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకునేలా శనివారం పట్టణంలోని చలివాగు చెక్‌డ్యాంను సందర్శించి వార్డు కౌన్సిలర్లు మడికొండ సంపత్, ఆర్పి జయంత్‌లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి త్రాగు నీటిని అందించడం కోసం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దృష్టికి తీసుకువెల్లి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరతామని అన్నారు. పట్టణ ప్రజల అవసరాన్ని బట్టి పెద్దచెరువు జోగంపల్లి ప్రాజెక్టు నీటిని తీసుకువచ్చి చలివాగు చెక్‌డ్యాంలో నింపి నీటి ఎద్దటి లేకుండా చేస్తామని అన్నారు. పట్టణ ప్రజలకు త్రాగునీరు అందేలా పాలకవర్గం కృషి చేస్తుందని గతంలో ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి సహకారంతో పట్టణ ప్రజలకు త్రాగు అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, సంతోష్, దశరధం, సమ్మారావు, నాయకులు కొయ్యడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మండలాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్తా

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

శాయంపేట, జనవరి 6, మనంన్యూస్ః మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిపరుస్తానని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శనివారం మండలంలోని గట్ల కానిపర్తి గ్రామంలో వాటర్ ప్యూరీఫయర్ ప్రారంభోత్సవ కార్యక్రమం గట్ల కానిపర్తి శివారు గ్రామం నర్సింహులపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ గత



మూడున్నరేళ్లలో ఏ ఎమ్మెల్యే చేపట్టని అభివృద్ధి పనులను గట్ల కానిపర్తి గ్రామంలో 3.5కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని రాజుపల్లి గ్రామం నుండి ములుగు మండలం మల్లంపల్లి గ్రామం వరకు వయా కొమ్మరపల్లి మీదుగా 2.05కోట్ల రూపాయలతో సుమారు 4కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ఇటీవల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మార్చి బడ్జెట్ సమావేశాల్లో గట్ల కానిపర్తి నుండి సర్వాపురం వరకు రోడ్డు నిర్మాణానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాసాని రమాదేవి, గట్ల కానిపర్తి సర్పంచ్ వైనాల విజయకుమారస్వామి, ఎంపిటిసి సుజాత, పెద్దకోడెపాక ఎంపిటిసి బుట్టి రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కర్ర ఆదిరెడ్డి, టిఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ, టిఆర్‌ఎస్ నాయకులు గుర్రం అశోక్, టిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు వైనాల కుమారస్వామి, బుర్ర విజయ్ తదితరులు పాల్గొన్నారు.